నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 7 , అక్టోబర్ 2023 16 పేజీలు



# వ్యవసాయ రంగాన్ని బాగు చేసిన నాయకుడు సిఎం కెసిఆర్

- 16 పంటలకు వరుసగా నీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే
- అభివృద్ధే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం
- సబ్బండ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
- కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలు నమ్మొద్దు



5లో...

## కాంగ్రెస్‌పార్టీ గ్యారంటీ పథకాలతో

# కెసిఆర్‌కు జ్వరం



- నకిరేకల్‌లో వేముల వీరేశానికి తిరుగులేదు
- కాంగ్రెస్‌పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణలో సిఎం కెసిఆర్ జ్వరం పట్టుకుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌పార్టీలో చేరిన సందర్భంగా తొలిసారిగా నకిరేకల్‌కు విచ్చేసిన సందర్భంగా కోమటిరెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలికారు.

16లో...

## ఆకలి మంటలు తీర్చేందుకే

# అల్పాహారం

### సూర్యాపేటలో ప్రారంభించిన మంత్రి



**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3139 పాఠశాలలు**

**2,48,409 మంది విద్యార్థులకు లబ్ధి**

**విద్యార్థులకు దసరా కానుక**

ప్రభాతవార్త సూర్యాపేట : ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువశాతం పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. డ్రాపవుట్స్‌ను తగ్గించేందుకు విద్యారంగంలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతోంది. ప్రతి విద్యాసంవత్సరం కొత్త పథకాలను ప్రవేశపెడుతూ విద్యార్థులను ఆకర్షితులను చేస్తుంది. సదరు పథకాలకు ఆకర్షితులైన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా చీఫ్ మినిస్టర్ బ్రేక్‌పాస్ట్ పథకాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. మొదటగా ఈ పథకాన్ని తమిళనాడు రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుట్టారు. తమిళనాడులో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు మాత్రమే అల్పాహార పథకాన్ని వర్తింపచేస్తున్నారు.

2లో..



# కొలిక్కిరాని రుణమాఫీ

- అధికారులు చేసిన తప్పులకు అడ్డంగా బుక్ అయిన అన్నదాతలు
- 40 శాతానికే పరిమితమైన రుణాలు మాఫీ
- సమాధానం చెప్పకుండా చీదరించుకుంటున్న బ్యాంకర్లు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

గుండాల, ప్రభాతవార్త : అధికారులు చేసిన తప్పిదాలకు అన్నదాతలు అడ్డంగా బుక్ అయ్యారు. రుణమాఫీ నిధులు అందక ఒకవైపు .. కొత్తరుణం పుట్టక మరోవైపు అన్నదాతలు నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అరిగోసలు పడుతున్నా జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తున్నారు. కనీసం వాణిజ్య బ్యాంకులో తమకు మాఫీ నిధులు ప్రభుత్వం జమ చేసినట్లు సెల్‌ఫోన్‌లకు ఎస్‌ఎంఎస్ రూపంలో మెసెజ్‌లు వచ్చిన తమ ఖాతాలో ఎందుకు డబ్బులు జమ కాలేదని ప్రశ్నిస్తే బ్యాంకు అధికారులు చీదరించుకుంటున్నారనే తప్ప పరిష్కార మార్గం చూపడం లేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వివరాలు 2లో..

# పత్తి కొనుగోళ్ల ప్రక్రియను ప్రణాళికతో జరపాలి

కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



16లో...

# ఆకలి మంటలు తీర్చేందుకే అల్పాహారం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అల్పాహారం పథకాన్ని అమలు చేసేలా ప్రభుత్వం, అదికారులు విధివిధానాలను రూపొందించారు. రోజుకోరకమైన అల్పాహారాన్ని అందించేలా మెను రూపొందించి విడుదల చేశారు. ఈ నెల 13 నుంచి 25 వరకు ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించింది. సెలవుల అనంతరం అన్ని పాఠశాలల్లో పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లాంఛనంగా మాత్రం ప్రతి నియోజకవర్గంలోని ఒక్కొక్క ప్రభుత్వ పాఠశాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఆకలి మంటలను తీర్చేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. పేద విద్యార్థులు ఎంతోమంది కుటుంబపరిస్థితుల దృష్ట్యా అల్పాహారం తినకుండానే ఉదయం వేళల్లో పాఠశాలలకు హాజరవుతున్న సంగతి తెలిసిందే. గమనించిన ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసేందుకు ముందుకు వచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,139 ప్రభుత్వ పాఠశాలల ఉన్నాయి. 2,48,409 మంది విద్యార్థులకు ఈ పథకం కింద లబ్ధి చేకూరనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో శుక్రవారం ఎమ్మెల్యేలు , అదికారులు పథకాన్ని ప్రారంభించారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి పథకాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నట్లు 67,255 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన అనంతరం విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. 1000 గురుకులపాఠశాలలు ఏర్పాటు చేసిన రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మానవీయ పాలనకు నిదర్శనమాన్నరు. పోషకాలు, ప్రోటిన్లు, విటమిన్లు సమ్మేళనంతో అల్పాహారాన్ని విద్యార్థులకు అందచేయున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమవుతాయన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. పథకాన్ని ఉపయోగించుకొని చదువులో విద్యార్థులు అద్భుతాలు సాధించాలని ఆయన కోరారు. హుజూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకుఅల్పాహారాన్ని వడ్డించారు. నాగార్జునసాగర్‌లో ఎమ్మెల్యే నోముల భగత్, నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దేవరకొండలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌నాయక్, మిర్యాలగూడలోని ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, కోదాడలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్‌రెడ్డి, గొంగడి సునితలు కూడా అల్పాహార పథకాన్ని ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి చదువులో రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు జరిగేందుకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పథకం ప్రారంభంతో విద్యార్థులు ఎస్ఎంసి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



ఎమ్మెల్యే చిరుమర్తి అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



మునుగోడులో అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



మునుగోడులో అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర



మునుగోడులో అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్నమిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

## అల్పాహారంతో ఏకాగ్రత విద్యా ప్రమాణాలు పెరుగుతాయి

-కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**వలిగొండ, ప్రభాతవార్త :** అల్పాహారం అందించడం వలన విద్యార్థులలో ఏకాగ్రత, విద్యా ప్రమాణాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఎంపీపీ నూతి రమేష్ రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మ, మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోళ్ల లలిత, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శుక్రవారం రాష్ట్రమంతటా ప్రతి నియోజకవర్గంఒల ఒక ప్రభుత్వ పాఠశాల చొప్పున ముఖ్యమంత్రి అల్పాహారం పథకం క్రింద విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే కార్యక్రమం ప్రారంభమైందని, ఈనెల 26 నుండి ప్రతి పాఠశాలలో అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు మార్పులు తేవడం జరిగిందని, ప్రభుత్వ స్కూల్‌లల్లో మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, మన ఊరు మన బడి కార్యక్రమాల క్రింద ప్రభుత్వ పాఠశాలలో 12 అంశాలలో మౌళిక వసతులతో ప్రభుత్వ స్కూల్‌లు అభివృద్ధి చెందుతున్నాయని, రీడింగ్ కార్నర్స్ ఏర్పాటుతో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రైవేటు స్కూల్‌ల కన్నా ప్రభుత్వ స్కూల్‌లలో వసతులు ఇంకా పెరుగుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో టెక్స్ట్ పుస్తకాలతో పాటు నోట్ బుక్స్ వచ్చాయని, విద్యార్థులకు కావలసిన బుక్స్, డ్రెస్సులు ప్రభుత్వమే సమకూరుస్తున్నదని, మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం, విద్యార్థులకు కావాల్సిన అవసరాలను ప్రభుత్వమే అందిస్తున్నదని, రాత్రి డిన్నర్ తప్ప అన్నింటిని ప్రభుత్వమే మంచి ప్రమాణాలతో అందించడం జరుగుతున్నదని, ఇంగ్లీష్ మీడియంలో కూడా బోధన ఏర్పాటు చేయడం జరిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లల బాగు కోసం ఆలోచించే వసతులను ప్రభుత్వమే కల్పిస్తున్నదంటే అందుకు ఒకే లక్ష్యముందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను విద్యార్థులు అందిపుచ్చుకొని తమ విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలలకు పంపాలని, విద్యార్థులు కూడా క్రమం తప్పకుండా క్లాసులకు హాజరు కావాలని కోరారు. పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకుంటారని, ప్రతి రోజూ ఉదయం 8:45 గంటలకు అల్పాహారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ, అలింకో భాగస్వామ్యంతో దివ్యాంగ చిన్నారులకు ట్రైసైకిళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పి.రమేష్, కే.యశోధ, పి.భాగ్యమ్మ, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.



# కొలిక్కి రాని రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

గతంలో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులు నేరుగా రైతుల సేవింగ్ ఖాతాలో జమ అవుతే ప్రస్తుతం ప్రకటించిన రుణమాఫీ నిధులు నేరుగా రైతుల సేవింగ్ ఖాతాలో జమ అవుతే ప్రస్తుతం బ్యాంకర్లు తెలివిగా రైతుల నుండి బకాయి రుణాలను రాబట్టుకోవాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అప్పు ఖాతాల్లో జమ చేయాలని కొరివి పెట్టించి మార్గదర్శకాలను జారీ చేయించుకున్నారు. అక్కడే అసలు సమస్య ఎదురైంది. వాస్తవంగా డిశంబర్ 11,2018 లోపు పంట రుణాలు పొందిన రైతలు వివరాలు పంపమని స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం జారీ చేస్తే అతి తెలివిగా వ్యవహించిన బ్యాంకర్లు సేవింగ్ ఖాతాలు పంపకుండా నేరుగా అప్పు ఖాతా నెంబర్‌లను ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించారు. కాగా ఇటీవల ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు శ్రీకారం చుడితే గతంలో పంపిన అప్పు ఖాతా వివరాలు పూర్తిగా బ్యాంకుల్లో క్లోజ్ చేయడంతో మాఫీ చేసే నిధులు జమకు నోచుకోక ప్రభుత్వానికి తిరిగి వెళ్తున్నాయి ఫలితంఆ అనేకమంది అన్నదాతలు నిత్యం రుణమాఫీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా పరిష్కార మార్గం మాత్రం లభించక అరిగోసలు వరద కురిపిస్తుంది. బ్యాంకర్లు రైతు వారి వివరాలు పంపే సందర్భంలో సేవింగ్ ఖాతాలు పంపకుండా లోన్ అప్పు ఖాతాలను పంపడంతో అనేకమంది రైతులకు రుణమాఫీ నిధులు అందకుండా పోయాయి. కాగా కొందరు రైతులు ఇప్పటికే లోన్‌లు చెల్లించడం, కొన్ని ఖాతాలు డిఫాల్డ్ కావడం కొన్ని బ్యాంకులు మరో బ్యాంకుల్లో విలీనం కావడం లాంటి కారణాలతో ఆలస్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా 22,100 ఖాతాలు డిఫాల్ట్ ఉన్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2018 డిశంబర్ 11నాటికి 6,35,386 మంది రైతులు రూ.1లక్ష లోపు రూ.3015.46కోట్లు రుణాలు తీసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 118015 మంది రైతులు రూ.629.66 కోట్ల రుణాలు తీసుకున్నట్లు తెలిసింది. ఇందులో రూ.46వేల509 మంది రైతులకు రూ.258.47 కోట్ల నిధుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,18,036 మంది రైతులకు సుమారుగా 942.14 కోట్ల రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. ఇట్టి రుణమాఫీ నిధులు జిల్లా పరిధిలోని 17 బ్యాంకులో పర్యవేక్షణలో రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం 59,711 మందిరైతులకు 342.54 కోట్ల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగినట్లు, మరో 58,325 మంది రైతులకు గాను ??రూ.599.59కోట్లు నిధులు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు జిల్లా అదికారులు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో అత్యధికంగా ఎస్‌బీఐ బ్యాంకు పరిధిలో 34,959 మంది రైతులకు రూ.297.46 కోట్ల నిధులు, ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో 31,464 మంది రైతులకు గాను రూ.247.74కోట్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో 14535 మంది రైతులకు గాను రూ.63.14కోట్లు, ఆంధ్ర బ్యాంకు పరిధిలో 10,759 మంది రైతులకు గాను 91.34 కోట్లు, బ్యాంకు ఆఫ్ బరోడా పరిధిలో 2317 మంది రైతులకు గాను రూ.16.29కోట్లు, కెనరా బ్యాంకు పరిధిలో 14069 రైతులకు గాను రూ.128.6కోట్లు, సెంట్రల్ బ్యాంకు పరిధిలో 4958 మంది రైతులకు గాను రూ. 39.01కోట్లు, కార్పొరేషన్ బ్యాంకు నుండి 937 మంది రైతులకు గాను రూ.7.66కోట్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం పరిధిలో 1942 మంది రైతులకు గాను రూ.8.20 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా 111 మంది రైతుల ఖాతాలు ఇన్ వ్యాలిడిటీ కావడంతో ఒక కోటి ఒక లక్ష రూపాయలు నిలిచిపోయాయి. అలాగే 691 మంది రైతులకు ఆధార్ కార్డ్ లేకపోవడంతో 3.92 కోట్లు నిలిచిపోయాయి. తీసుకున్న అప్పుకు వడ్డీ పెరుగుతుందన్న ఉద్దేశ్యంతో కొందరు రైతులు తమ అప్పు చెల్లించారు. దీంతో వారి రుణ ఖాతాలను బ్యాంకులు క్లోజ్ చేశాయి. ఈ కారణంగా వారి ఖాతాలు ఇప్పుడు కనిపించడం లేదు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ ఖాతాలలో నేరుగా రైతుల ఖాతాలో జమ చేసి వ్యవసాయ రైతాంగానికి ఉపశమనం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఎంతో మహోన్నత లక్ష్యంతో వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాలనే ఆకాంక్షతో రుణమాఫీ పథకాన్ని అమలు చేసిందని, ఈ నిర్ధేశించిన లక్ష్యాలను సార్ధకత నెరవేరాలంటే అధికారులు చేసిన తప్పిదాలను తక్షణమే సరిచేసి రైతులకు ఆపన్నహస్తం ఏ మేరకు అందిస్తారో వేచి చూడాల్సిందే.

# ఒకే కుటుంబంలో ముగ్గురికి దళితబంధు

**- పొనుగోడులో రోడెక్కిన దళిత కుటుంబాలు**

**- పొనుగోడు, గరిడేపల్లిలో రాస్తారోకో చేపట్టిన దళితులు**

గరిడేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు గ్రామంలో దళితబంధు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటు శుక్రవారం దళితకుటుంబాలు రాస్తారోకో చేశారు. గ్రామంలో ఎంపికైన జాబితాలో అర్హులైన వారికి కాకుండ అనేక మంది అనర్హులకు పట్టం కట్టారని ఆరోపించారు. పొనుగోడులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గు రిని ఎంపిక చేయటమే అవకతవకలు, అవినీతి జరిగిందనటానికి నిదర్శనమన్నారు. గ్రామంలో 26మందికి దళితబంధు మంజూరయ్యిందని, గ్రామంలో అనేక మంది దళితులు కడు పేదరికంలో ఉన్న వారిని వదిలి ఒకే కుటుంబంలో ముగ్గురిని, మరొకరికి వైద్యశాఖలో ఉద్యోగం ఉన్న కుటుంబానికి, గతంలో ఎస్సీ కార్పో రేషన్ ద్వారా లబ్ధిపొందిన వారిని దళితబంధుకు ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితబంధుకోసం ఎంపిక చేసిన జాబితా విషయంలో గ్రామ సర్పంచు, కార్యదర్శి మండల అధికారులు స్పందించి వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జాబితాలో అనర్హులను తొలగించి అర్హులైన పేదలకు పథకం మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం



మండల కేంద్రమైన గరిడేపల్లికి చేరుకుని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట కోదాడు - మిర్యాలగూడ రహదారిపై రాస్తారోకో చేశారు. ఎంపిడిఓ వనజ వచ్చి జాబిత ఇక్కడ తయారు చేసేదికాదని జిల్లా అధికారుల నుంచి వచ్చిన వాటిని అమలు చేయటమే మాబాధ్యతని తెలిపారు. జరిగిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇవ్వటంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో బహుజన స మాజ పార్టీ అధ్యక్షులు రాపోలు నవీన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, రామస్వామితో పాటు పొనుగోడు గ్రామానికి చెందిన దళితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజయ ఫార్మా కంపెనీలో కార్మికుడు మృతి

చౌటుప్పల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని శ్రీజయ ఫార్మా కంపెనీలో ప్రమాదవశాత్తు కార్మికుడు శవరాత్రి కృష్ణ(25) మృతి చెందినట్లు సిఐ దేవేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వలిగొండ మండలం జంగారెడ్డిపల్లికి చెందిన కృష్ణ గత కొంత కాలంగా జయ ఫార్మ కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి రియాక్టర్‌లో సమస్య మూలంగా వాల్ ఓపెన్ చేసిన క్రమంలో ఘాటైన వాయువులు విడుదల అయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఈవిషయం తెలుసుకున్న కంపెనీ నిర్వాహకులు అంబులెన్స్‌లో ఎల్‌బి.నగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు ఆయన వివరించారు. మృతుడి భార్య శివరాత్రి సుష్మ స్వరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ

చౌటుప్పల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మహిళలకు దసరా కానుకగా సిఎం కేసిఆర్ సమకూర్చిన బతుకమ్మ చీరెలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన స్థానిక ఎఎంఆర్ షాదీకానాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలకు కళ్యాణ లక్ష్మీ, గృహ లక్ష్మీ, ఒంటరి మహిళా పెన్షన్ ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, ఆర్‌పిలు శోభన, రేషన్ డీలర్లు వెన్‌రెడ్డి అంబిక, వెన్‌రెడ్డి రమేష్, కాలనీ వాసులు తదితరులున్నారు.అదే విధంగా దండుమల్కాపురంలో బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచు యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచు కృష్ణ తదితరులున్నారు.

# కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి - వామపక్షాలు

గరిడేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



ఆశా వర్కర్లు మూడురోజులుగా, మధ్యాహ్నభోజన ఏజెన్సీ కార్మికులు తొమ్మిదిరోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధా కరమని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికుల శిబిరాన్ని సిపిఐ,సిపిఎం మండల కమిటి శు క్రవారం సందర్శించి వారు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించిది. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం ప్రతి సమస్య పరిష్కారం కోసం రోడ్డెక్కాల్సి వస్తుందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడ ఈపరిస్థితి లేదన్నారు. ఆశా వర్కర్ లేకుంటే గ్రామాల్లో వైద్యమే లేదని, వారితో 24గంటలు పని చేయించుకుంటు సరైన వేతనాలు అందించక పోవడం దురదృష్ట కరమన్నారు. ఆశా వర్కర్లకు కనీసం వేతనం 26వేలు అందించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు నిర్వహించే కార్మికులకు నెలరోజులు వంటచేస్తే వెయ్యి రూపాయల వేతనం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉండ దన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వారితో బేషరతుగా చర్చలు జరిపి వారి న్యాయమైన కోర్కెలను ఆమోదించి సమ్మెను విరమించేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య, ఎస్‌కె నభీ సాహెబ్, ఆశావర్కర్లు, మధ్యాహ్నభోజన ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలిః సీఐటీయు

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 6ః

మధ్యాహ్న భోజన కార్మికులు చాలీ చాలని జీతాలతో పస్తులతో జీవనం కొనసాగిస్తున్నారని తక్షణమే వీరికి 26వేలు వేతనం నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజనకార్మికులు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా సమ్మె శిబిరానిన సందర్శించి మద్దతు తెలియజేసి అనంతరం ఎమ్ఈవో బాలుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అదనంగా 2వేలు పెంచుతామని 2022 మార్చి 15న ముఖ్యమంత్రి ప్రకటించారని నేటికి అమలు చేయకపోగా వారితో ఎట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పిల్లల మెనూ చార్జీ పెంచాలని గుడ్డుకు ఎనిమిది రూపాయలు చెల్లించాలని పీఎఫ్, ఈఎస్ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, తక్షణమే



సమస్యలపై స్పందించి ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు పానుగంటి లక్ష్మమ్మ, అలివేలు, బందిలి మని, లలిత, శోభ, మట్టమ్మ, గౌసియా, యాదగిరి, వెంకన్న, వెంకటమ్మ, సత్యమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వలస కార్మికుడు మృతి

చౌటుప్పల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మద్యంకు బానిసై టింబర్ డిపోలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన కార్మికులు సోమనాథ్ నాగు అలియాస్ సోము(23) గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. చౌటుప్పల్ సిఐ దేవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత కొంత కాలంగా మృతుడు ఆరెగూడెంలోని శ్రీరామ టింబర్ డిపోలో కూలీగా పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యల మూలంగా గత కొంత కాలంగా మద్యంకు బానిగా మారాడు. గదిలో తోటి కూలీలు బయటికి వెళ్లిన సమయంలో టవల్‌తో పైకప్పుకు ఉన్న ఇనుప పైపుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని మేనమామ లచ్చీన్‌మౌర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

# కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది

తిప్పర్తి, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండలం చిన్నాయిగూడెం ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మండలానికి చెందిన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వారి వారి అవసరాలు తగ్గట్టు వారు అడగకున్నా అన్ని అవసరాలు తీరుస్తున్నారని సంబంధ వర్గాల ఆకాంక్షలు నెరవేరుస్తున్న రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, మండలపార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, లొడంగి గోవర్ధన్, వైస్ ఎంపిపిఏనుగు వెంకట్‌రెడ్డి, మండల రైతు బంధు ముత్తినేని శ్యాంసుందర్, స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, కార్యదర్శి వనపర్తి



నాగేశ్వర్‌రావు, రైతుబంధు జిల్లా కమిటి సభ్యురాలు వనపర్తి జ్యోతి, మండల మహిళా అధ్యక్షులు కొండ్ర స్వరూప, జాకటి ఆనంద్, బొంగరాల అంజయ్య, కిన్నెర రఘువరన్ పలువురు ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణపురంలో బతుకమ్మ చీరెల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురంలో రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా మహిళలకు సమకూర్చిన చీరెలను శుక్రవారం మహ్మదాబాద్ గ్రామంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి పేమ్‌చందర్‌రెడ్డి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాతడుతూ మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చీరెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మల్లేపల్లి సునిత గ్రామ ప్రజలు తదితరులున్నారు.



# కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు అమలు చేస్తాం

*నడిగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త*

మండలంలోని వల్లాపురం, సిరిపురం, నారాయణపురం,బృందావనపురం, వేణుగోపాలపురం, కేశవాపురం, కరివిరాల, కాగితారామచంద్రాపురం గ్రామాల్లో టిపిసిసి ఉపాధ్యక్షురాలు కోదాడ మాజీ ఎమ్మెమల్యే నల్లమాద పద్మావతి రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ వీదుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారంటీ కార్డులు అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలంతా ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో నడిగూడెం మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలను ఆమె వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో ఎత్తిపోతల పథకాలకు మహర్దశ కలిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను



గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకురి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, మొక్క బిక్షపతి, పల్లా యుగేందర్,వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, కిన్నెర నాగయ్య, శెట్టి సతీష్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

*మునగాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ పోరాటాల ఫలితంగానే నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ ఇన్ని రోజులు సాగర్ ఎడమ కాలువ కింద వరి పంటలకు సాగునీరు అందకపోవడంతో బీడు భూములుగా మారాయని పేర్కొన్నారు. నీళ్ల, నిధులు నియామకాల పేరుతో అధికారంలోఓకి వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మొండి చెయ్యి చూపించినది ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువకు సాగు, తాగునీటి విడుదల చేయకపోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారయన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని ప్రలోభాలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం 12 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా 24 గంటల కరెంట్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

# 12వ రోజుకు చేరిన ఆశావర్కర్ల సమ్మె

*నడిగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరింది. వారి న్యాయమైన సమస్యలను పరిష్క రించడంలో ప్రభుత్వం విఫలమైందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. 12 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. వేతనాలను పెంచాలని సర్వీసును క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి వైద్యసేవలు అందిస్తున్న ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులను ఆదుకోవాలి

*మునగాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త:*




మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు గత వారం రోజుల నుండి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహామునకు పలు సమస్యలతో కూడుకున్న వినతిపత్రంను అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులు ముఖ్యమంత్రి గౌరవ వేతంన ప్రకటించిన నాటి నుండి ఎరియార్స్‌తో సహా కలిపి వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు చెల్లించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధనమ్మ, నాగమ్మ, లింగమ్మ, జె. సైద మ్మ, సరోజన, స్వప్న, ప్రమీల, రంగమ్మ, చంద్రమ్మ, సైదమ్మ, పాప మ్మ, లక్ష్మీ, సువార్త, సుభద్ర, కోటమ్మ, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



కోదడ అంబేద్కర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పథకాన్ని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగా చిన్నారులకు పౌష్టి కాహారం అందించాలని లక్ష్యంతో అల్పాహారం విందు పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. చిన్నారులకు రక్తహీనతకు గురి కాకుండా పాఠశాలలోనే పౌష్టికాహారాన్ని అందజేయటం శుభ పరిణామం అన్నారు. శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆయన చిన్నారులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవితా, వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరిష, శ్రవణ్ , ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కొల్లూరు రామిరెడ్డి కౌన్సిలర్లు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదు లక్షల ఉచిత ఆరోగ్య సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలి

**-డాక్టర్ లక్ష్మి ప్రసన్న**

*అనంతగిరి, ప్రభాతవార్త :*




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం పరిధిలో ఉచిత ఆబా కార్డులు ఆరోగ్య కార్యకర్తల వద్ద ప్రతి ఒక్కరూ పొందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి ప్రసన్న కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రూ.5లక్షల ఉచిత ఇస్సూరెన్స్ సదుపాయం ఈ కార్డుల ద్వారా అందుబాటులోకి వస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్డు పోందేందుకు అర్హులని అన్నారు. అనంతరం అవసరమైన వారికి కార్డు అందించారు. టెలీ కన్సల్టేషన్ ద్వారా స్పెషలిస్ట్ వైద్యం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ, రమ తదితరులు పాల్గొన్నారు.




# తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన హేమమాలిని

*నడిగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త*



నడిగూడెం తహశీల్దార్‌గా ఎం.హేమమాలిని శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో భూసే కరణ విభాగం (జి) పనిచేస్తూ ఆమె ఇక్కడకు తహశీల్దార్‌గా బదిలీపై వచ్చింది. నడిగూడెం తహశీల్దార్‌గా పనిచేస్తున్న నాగే శ్వర్‌రావు కలెక్టర్ కార్యాలయ భూసేకరణ విభాగానికి బదిలీ అయ్యారు. రైతులు, ప్రజల సమస్యల పరిష్కరిస్తానని ఆమె పేర్కొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

*నడిగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం, నడిగూడెం, తెల్లబెల్లి, తదితర గ్రామాల్లో శుక్రవారం బతుకమ్మ చీరలను రామాపురం సర్పంచ్ అనసూయమ్మ చీరలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం దసరాను పురస్కరించుకొని చీరలను పంపిణీ చేస్తున్నందున వినియోగించు కోవాలన్నారు. ఈ కార్య్రక్రకమంలో పంచాయతీ కార్యదర్శి కళావతి, రేషన్ డీలర్ రమేష్, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువ నిర్మాణంకు శంకుస్థాపన

*మునగాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని 12, 13 వార్డులలో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 15 ఫైనాన్స్ నిధుల నుండి సుమారు 5 లక్షల వ్యాయామంతో డ్రైనేజీ పనులు నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొప్పుల రజిత, జానకిరెడ్డి, కాసర్ల శ్రీను, కల్పన, ఉపసర్పంచ్ ఎల్. వెంకయ్య, వార్డు సభ్యులు కార్యదర్శి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ కల్లుగీత కార్మికుడు

*నడిగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త*

మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో కల్లుగీత కార్మికుడు బోలగాని రమేష్ శుక్రవారం కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కిందపడి గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ రమేష్‌కు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని మండల బిజెపి ప్రధానకార్యదర్శి మేకల నాగరాజు, ఉపసర్పంచ్ అనంతుల ఉపేందర్, వార్డు సభ్యుడు గోవర్ధన్ తదితరులు కోరారు.

# వ్యవసాయ రంగాన్ని బాగు చేసిన నాయకుడు సిఎం కెసిఆర్

- 16 పంటలకు వరుసగా నీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే
- అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం
- సబ్బండ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
- యువ నాయకుడిని గెలిపించండి, అభివృద్ధి కొనసాగిద్దాం
- కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలు నమ్మొద్దు
- 70ఏళ్ల పరిపాలన కాలంలో జరిగిన అభివృద్ధిని, 9ఏళ్లలో జరిగిన అభివృద్ధిని గమనించాలి
- కాంగ్రెస్ పార్టీవి హామీలు కాదు, పచ్చి అబద్ధాలు
- హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేల అభ్యర్ధన మేరకు మళ్లీ ఎడమ కాలువకు నీరు విడుదల చేసిన సిఎం కెసిఆర్





**చింతలపాలెం అక్టోబర్ 6 ప్రభాతవార్త**

వ్యవసాయరంగాన్ని బాగు చేసిన నాయకుడు సిఎం కెసిఆర్ అని విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. రాబోయే అసంబ్లీ ఎన్నికల ప్రారరంలో భాగంగా గురువారం మండల పరిధిలోని దొండపాడు గ్రామ పంచాయితీ బుగ్గమాదారం గ్రామం నుంచి ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రారంభించిన ఎకల ప్రచారంలో మంత్రి జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాయాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బుగ్గమాదారంలో వేంచేసియు న్న పంచ పట్టాభిరామ స్వామి వారిని దర్శించుకొని సైదిరెడ్డి దంపతులు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంవిద్యుత్ శాఖ మంత్రి, ఎమ్మెల్యే దంపతులు, కోదాడ ఎమ్మెల్యేను స్వాగతించి ఆశీర్వదించారు. ఆయ కమిటి ఆధ్వర్యంలో మేళతాళాలతో ఘనస్వాగతం పలికి శాలువాలతో, స్వామి వారి కండువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రచార రధాన్ని మంత్రి జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరోసారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన యువనాయకుడిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి ప్రచార కార్యక్రమం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొదలైందన్నారు. గతంలో ఎన్నడు లేనట్లుగా తెలంగాణ సాధించుకున్న తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవు తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో పంటలు పండించుకోవడానికి ఏడు సంవత్సరాలు వరుసగా రైతులకు నీళ్లివ్వనపుడు రైతుల కష్టాలు పడుతున్నపుడు మాట్లాడని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇపుడు కల్లబొల్లి మాటలు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ద్వారా రైతులు పుష్కలంగా పంటలు పండించుకో వడానికి ఎడమ కాలువ ద్వారా వరసగా 16సార్లు నీళ్ల అందించిన ఘనత చరిత్రలో బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమపథకాలు చేరని ఇల్లు లేదని, విద్యార్థుల కొరకు పాఠశాలల్లో సన్న బియ్యంతో భోజనం పెడుతూ బ్రేక్ ఫాస్ట్ కూడా అందుబాటులోకి బిఆర్ఎస్ ప్రభుత ్వంఅమలు చేసిందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు, రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమాలాంటి పథకాలు అమలు చేస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తు ందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ఈ నాలుగేళ్ల కాలంలో సుమారు రూ.3,500కోట్ల పైచిలుకు నిధులతో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ విధంగా అభివృద్ధి చేసి చూపిస్తున్న యువ కెరటం ఎమ్మెల్యే సైదిరెడ్డి అని కొనియాడారు. నల్లగొండలో సీనియర్ నాయకులు అని చెప్పుకునే కుంటి గుర్రాలు, ముసలిగుర్రాలతో ఏమీ ఉపయోగం లేదని, కాంగ్రెస్ పార్టీ చెపుతున్నమాయ మాటలు, అబద్ధాలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేసి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు...బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు పార్టీలోకి వస్తున్నారని మంత్రి అన్నారు. దొండపాడు, బుగ్గమాదార ం గ్రామాలకు చెందిన 60 మంది కాంగ్రెస్ నాయకులు, కార ్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబికండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ..**

ఈశాన్యం దిక్కు మంచిదని ప్రచారం చింతలపాలెం మండలం నుండి ప్రారంభించామని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో బుగ్గమాదారం నుంచి ప్రచారం మొదలు పెట్టి ఘన విజయం సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. మళ్లీ విజయం సాధించాలని ఇక్కడ నుంచే ప్రచారం మొదలు పెట్టడం జరిగిందన్నారు. స్థానికుడిగా, కిష్టపట్టె బిడ్డగా, గత పాలకుల పాలనలో ఉన్న సమస ్యలను కళ్లారా చూశానని, ఆ సమస్యలను తీర్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రూపురేఖలను మార్చి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజల సహకారంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత30 సంవత్సరాల పాలనలో నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలందరికీ సేవ చేసుకునే భాగ్యాన్ని కలి ్పంచాలని కోరారు.

**కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాయాదవ్ మాట్లాడుతూ...**

నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చే నాయకులు ఢిల్లీకి పోయే నాయకుల వలన ప్రజలకు ఉపయోగం ఉండదని, నిత్యం ప్రజల వెంట ఉండి బాధలు, కష్టాలు తీర్చే సైదిరెడ్డిని గెలిపించేందుకు అందరు కలిసి రావాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాయాదవ్ అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 సీట్లు గెలిపించిన చరిత్ర మంత్రి జగదీష్‌రెడ్డిదన్నారు. అతి కొద్దికాలంలో హుజూర్‌నగర్ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తు న్న యువ నాయకుడు సైదిరెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. రాత్రి తాగి ఉదయ ం ఏం మాట్లాడతాడో తనకే సరిగా తెలవడంలేదని, తనకు ఓటమి భయం పట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. వారి పాలనలో అభివృద్ధి శూన్యమని ప్రజలకు గుర్తు చేశారు.

## నిరుపేద కుటుంబాలకు దక్కిన కానిస్టేబుల్ ఉద్యోగాలు

**చింతపల్లి ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన ఐదు మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించాయి. ఇద్దరికీ టీఎస్ఎస్‌పిలో ముగ్గురికి ఏ ఆర్‌లో కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించాయి. మొహమ్మద్ షబ్బీర్ తల్లి తండ్రులు ఉపాధి హామీ పనులు చేసుకుంటా జీవనం సాగిస్తూ..తన కుమారుడని ప్రోత్సహించిడంతో పట్టుదలతో చదివి ఎఆర్ కానిస్టేబుల్ సాధించానని తెలిపాడు. బీనమోని శివ తల్లి తండ్రులు వ్యవసాయపనులు చేసుకుంటూ కొడుకును ప్రోత్సహిస్తూ పట్టుదలతో చదవడంతో టీఎస్ఎస్‌పిలో ఉద్యోగం లభించిందని హర్షం వ్యక్తం చేసాడు. పసునూరి భాస్కర్ తండ్రి అబ్బయ్య 16సంవత్సరాల క్రితం చనిపోవడంతో తల్లి కవిత కూరగాయలు అమ్ముకుంటున్నారు. కొడుకును ప్రోత్సహించడంతో పట్టుదలతో చదివి టీఎస్ఎస్‌పిలో ఉద్యోగం సాధించానని తెలిపాడు. ఒకె గ్రామానికి చెందిన ఐదుగురికి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన యువకులకు తల్లి దండ్రులు చింతపల్లి గ్రామ ప్రజలు అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఒకే గ్రామం నుండి ఐదుగురికి ప్రభుత్వం ఉద్యోగాలు పొందడం ఎంతో హర్షించ దగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు. పోలీష్ శాఖలో ఎంపికైన యువకులు క్రమశిక్షణతో కూడిన బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్నలను పొందాలన్నారు.

## లక్ష్మయ్య మృతి బాధాకరం

**దేవరకొండ (రూరల్) 06 ప్రభాతవార్త**



దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన సంకబుడ్డి లక్ష్మయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ జాతీయ ఆదివాసి కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. శుక్రవారం నాడు కొండభీమనపల్లి గ్రామంలో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పిసిసి ఎలక్షన్ కమిటీ మెంబర్ రమావత్ జగన్ నాయక్, పిసిసి మెంబర్ కేతావత్ భిల్యానాయక్, పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ చారకొండ వెంకటేష్, మాజీ సర్పంచ్ మట్టపల్లి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి కడారి సైదులు యాదవ్, జబ్బు ఉమ్మయ్య యాదవ్, నాగార్జున్, నిరంజన్ శంకర్, శివ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

### నకరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని అయిటి పాముల, రామచంద్రాపురం తదితర గ్రామాల్లో రూ.25లక్షలతో నిర్మించ నున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడాలేవని, అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ ద్వారానే తెలంగాణకు మంచి గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వాడవాడలా తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలను గురించి, వారికి అందుతున్న పథకాలను గురించి అడిగారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచి బొల్లెద్దు ప్రియాంగ గణేష్, ఎంపిటిసిలు బెల్లి మహాలక్ష్మిసుధాకర్, నల్లమాద ఈరమ్మసైదులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్‌లు

**దేవరకొండ (రూరల్) 06 ప్రభాతవార్త**



దేవరకొండ మండలంలోని 14 గ్రామపంచాయతీలలో 4255 బతుకమ్మ చీరలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. దేవరకొండ మండలంలోని జటాత్ తండా, ముదిగొండ, కట్టకొమ్ము తండా తదితర గ్రామాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్‌లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జటావ తండా సర్పంచ్ కొర్ర సుశీల లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ బతుకమ్మ చీరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, ఏపిఎం, సిసి, వివోఏలు, అంగనివాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుంది

## టిపిసిసి కార్యదర్శి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



నేరేడుగుమ్మ 06 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు కాంగ్రెస్ గ్యారెంటీలను నెరవేరుస్తుందని టిపిసిసి కార్యదర్శి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఆర్టీసి బస్సులు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు కౌలు రైతులకు రూ.15000 ఆర్థికసాయం, వ్యవసాయ కూలీలకు రూ.1200 ఆర్థికసాయం, వరి పంటకు 500 బోనస్, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం ద్వారా నెలవారి పెన్షన్ రూ.4000, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా కల్పించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్పుతుంది, చెప్పేదే చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అధిష్టానం చూసుకుంటుందని సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మొద్దని అన్నారు. అన్ని వర్గాల తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరు కష్టపడి పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కాబోతుంది సోనియమ్మ రాజ్యం రాబోతుందని అన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి : రైతు సంఘం



తిప్పర్తి, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఫిక్స్డ్ వేతనం రూ. 18వేలు నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరు వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తిలో ఆశ వర్కర్లు 12వ రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో వెంకటరమణారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ అనేక ప్రభుత్వ స్కీములలో సర్వే నిర్వహిస్తూ అనేక ఒత్తిడిలకు గురైతున్న ఆశ వర్కర్లు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అర్హులైన సెకండ్ ఏఎన్ఎం ప్రమోషన్లను కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ నాయకులు మంత్రాల మంగమ్మ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టి. పార్వతమ్మ, పూలమ్మ, పుష్పలత, రవేల సైదమ్మ, రేణుకా నిర్మల, వెంకటమ్మ, యాదమ్మ, రాజేశ్వరి, ధనమనమ, స్వప్న, మల్లేశ్వరి, మల్లమ్మ, కవిత, జ్యోతి, నాగమ్మ, సునిత, శైలజ, అరుణ, గిరిజ, రమణ, పద్మ, విజయ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎంపిపి



గుర్రంపోడ్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణ మండలంలోని క్రీడాకారులకు మరియు మహిళలకు నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్స్ లను ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఆడపడుచులను గౌరవించి బతుకమ్మ చీరలు ఇస్తున్నారు. మరియు గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడా కారులను ప్రోత్సహిస్తున్నారు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి వజ్జురామేశ్వరి, ధనుంజయ, ఎంపిడివో శ్రీపాద సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ఎంఈఓ, ఏపియం, యంపిటి సర్పంచులు, ఎంపిటిసిలు, మండలపార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు, మహిళలు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# సత్తయ్య మృతి బాధాకరం

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్

దేవరకొండ (రూరల్) 06 ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వట్టిపల్లి పాండు గౌడ్ తండ్రి సత్తయ్య కుటుంబాన్ని శుక్రవారం నాడు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ పరామర్శించారు. ఆయన వెంట జడ్పిటిసి మారుపాకల సురేష్ గౌడ్, పాక్స్ చైర్మెన్ పల్ల ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టి.వి.ఎన్.రెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకటరెడ్డి, తిరుపతయ్య యాదవ్, సైదులు, కమలాపూర్ సర్పంచ్ ఇద్దయ్య, వెంకట్ యాదవ్, మల్లేష్ యాదవ్, వెంకట్‌రాములు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

చింతపల్లి ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ జ్ఞానేశ్వర్ అన్నారు. చింతపల్లి మండలం యం.మల్లేపల్లి అంగన్వాడీ కేంద్రాలలో ఆమె ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టిక ఆహారం తీసుకున్నపుడే తల్లికి, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత, ఆయా అనూష, స్కూల్ టీచర్స్, తల్లులు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 8న ఐఎంఏ నల్గొండ జోన్-3 సమావేశం

నల్లగొండ 06 ప్రభాతవార్త



ఈ నెల 8వ తేది ఉదయం 8 గంటలకు పట్టణంలోని ఎమ్మెన్నార్ కన్వెన్షన్ హాల్లో ఐఎంఏ నల్లగొండ జోన్-3 సమావేశంను నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ నల్లగొండ జోన్-3 ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాలకు ఐఎంఏ కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై డాక్టర్ వృత్తిలో అనుభవజ్ఞులైన డాక్టర్ల సలహాలు సూచనలను జూనియర్లకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఐఎంఏ సంస్థ ద్వారా సమాజంలో పౌరులకు చేసే సేవలను చర్చించుకోవడం జరుగుతుందన్నారు. సమాజంలో పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను మందుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్.రావు, డాక్టర్ సంపత్‌రావు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎంఏ నీలగిరి అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అనితరాణి, డాక్టర్ రమేష్, ఈసి మెంబర్ డాక్టర్ వినోద్ పాల్గొన్నారు. .

# యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ

చౌటుప్పల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కుమారుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి మంత్రి కేటిఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్‌లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 6,7,9,10, 14,15,16 వార్డుల్లోని యువతకు, క్రికెట్ క్రీడాకారులకు సమకూర్చిన కిట్లను సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణ, దండ హిమబిందు అరుణ్‌కుమార్, ఆలె నాగరాజు, ఎం.దయాకరాచారి, శేఖర్, నవీన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, గోశిక నర్సింహా, చాంద్‌పాషా, ఎండి.ఖదీర్, గుర్రం పాండురంగం, రావుల ముత్యాలు, కృష్ణ, శ్రావణ్‌కుమార్, రావుల లింగస్వామి, కొయ్యడ లింగస్వామి, కేతరాజు అయ్యు, ఉబ్బు ఉపేందర్, గ్యార సుధాకర్, గట్టు రామచంద్రం, గణేష్, వీరేశం, గణేష్, లింగేష్, పకీర్, శేకర్, శ్రీకాంత్, యాదయ్య తదితరులున్నారు.

# బతుకమ్మ చీరలను పంపిణీ

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం తీదేడు గ్రామం సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ కుమార్, కోఆప్షన్ సభ్యులు కొరివి యాదగిరి, ఫిల్డ్ అసిస్టెంట్ గంటెల చంద్రయ్య, సంఘబంధం అధ్యక్షురాలు మెరుపోజు రాజేశ్వరి, వీరమళ్ల సత్తయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**-ఖానాపురంలో రూ.13లక్షలతో నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**-కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



అనంతగిరి, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండల ఖానాపురం గ్రామంలో సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.10లక్షలతో ఆరవ వార్డులో ఎంపీటీసీ నిధుల రూ.3లక్షలతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దామన్నారు. అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు, నూతన డ్రైనేజీ నిర్మాణాలకు, గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి భవనాలకు స్థానిక ప్రజా ప్రతి నిధులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసామన్నారు. నూతనంగా ఏర్పడిన అనంతగిరి మండలానికి ప్రత్యేక చొరవ చూపించి మండలాన్ని అన్ని రంగాలలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. భవిశ్యత్తులో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కంటూ వెంకటేశ్వరరావు ఇంటికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా వెళ్లి పూరి గుడెసెలో ఉంటున్న వారిని పలకరించారు. స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావును పలిచి గృహలక్ష్మి దరఖాస్తుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా గృహలక్ష్మి మంజూరు అయ్యేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, ఎంపిఓ నాగేశ్వరరావు, సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కొండపల్లి రాణి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మర్రి సంతోష్, మాజీ సర్పంచ్ లుగింజుపల్లి రఘు, గాదే వెంకన్న, మాజీ ఎంపీటీసీ సోమపంగు నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి అక్షయ్ తేజ, ఆరవ వార్డు మెంబర్ గోవింద లింగయ్య, నాయకులు వెంపటి మధు, పూలదాసు రామయ్య, ఆలేటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తీర్చాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చింతపల్లి బయ్యన్న అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో కార్మికుల నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత తొమ్మిది రోజులుగా నిరసనలు చేసడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదనే గ్రామంలో నిరసన ప్రదర్శన చేపట్టినట్టు ఆయన తెలిపారు.తమ నిరసన ప్రదర్శనలో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు అదే విధంగా స్థానిక బస్టాండ్ ముందు



కోలాటాలతో నిరసన ప్రదర్శ చేపట్టారు.పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కార్మికులకు రూ.26 వేల రూపాయల వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కానుక చీరల పంపిణీ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మన రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా అందించే బతుకమ్మ కానుక చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని చెర్వుగట్టులో గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ , ఎంపిటిసి మేకల రాజిరెడ్డిలు ప్రారంభించి మహిళలకు చీరలను అందజేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు చొల్లేటి జ్ఞానేశ్వరాచారి, పంచాయితీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌షాప్ సబ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మోతిరామ్ తండ గ్రామ పంచాయితీ పరిధిలోని బోగ్గులు గుట్ట తండాలో చౌకధరల దుకాణం సబ్ సెంటర్‌ను శుక్రవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశా నాయక్ సర్పంచ్ బిచ్చు నాయక్, ఎంపీటీసీ ప్రతిభా రాజేష్ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు నియోజకవర్గం స్థాయి స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రాష్ట్రంలోని క్రీడాల ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ స్థాయి క్రీడాప్రాంగణాలకు శుక్రవారం శ్రీలక్ష్మీనర్సింహస్వామి గార్డెన్స్, వంగపల్లి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గొంగి సునీత మహేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీర రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ నాగిరెడ్డి, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, జెడ్పీ కృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్స్, జిల్లా యువజన, క్రీడల అధికారి కె.ధనంజనేయులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సూపర్వైజర్లు, ఎంపీటీసీలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం చాలా ఆనందన్నాఇ కలిగించిందని, యువత పెడదారి పట్టకుండా ఆటలపైకి వెళ్తూ వాళ్ళ ఆరోగ్యాన్ని కాపాడాకుంటునారని తెలిపారు. ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు ఇప్పటివరకు పూర్తి చేసుకున్న 185 క్రీడా ప్రాంగణాలకు 24 రకాలైన స్పోర్ట్స్ కిట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం ఎంపికి వినతి

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. నారబోయిన శ్రీనివాస్, నాయకురాలు మేడి హంస, నోముల విజయ, ఆవుల అనసూయ, దూడల అలివేలు, అంతటి పద్మ తదితరులు ఉన్నారు.

## ఎంపి, మాజీ ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన నాయకులు

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే వేముల వీరేశములకు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పటాన్ శివారు నుండి ద్విచక్ర వాహనం ర్యాలీతో వారికి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ కూడలిలో గజమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామంలో నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం చేపడుతాం

కేతేపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త:



చెరుకుపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని బిజెపి పార్టీ మండల నాయకులు నిర్వహించారు. దీనికి సంబంధించిన అప్లికేషన్ స్వీకరణ జరిగింది. ఈ ప్రక్రియ అన్ని గ్రామాల్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం కూడా చేపడతామని పార్టీ నాయకులు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, బిజెవైఎం మండల అధ్యక్షులు జటంగి సైదులు, బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు లింగాల నరేష్ మరియు నవీన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా బతుకమ్మ చీరల పంపిణీ

చిట్యాల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు ఇచ్చే బతుకమ్మ చీరలను రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి తెలిపారు. మహిళలకు రేషన్‌కార్డు ఆధార్‌కార్డును చూపించి రేషన్ డీలర్ల నుంచి బతుకమ్మ చీరలను తీసుకోవాలని ఆయన తెలిపారు.

## చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి , గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిని ఆలయ సిబ్బంది సాదరంగా సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గృహలక్ష్మీ పథకం: ప్రభుత్వ విప్



ఆలేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం అని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో గృహలక్ష్మీ పథకం , బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై మంజూరైన లబ్ధిదారులకు ఆలేరు మున్సిపల్ 162 మందికి ఆలేరు మండల పరిధిలో 280 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మీ మంజూరు ఉత్తర్వులు కాపీని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్లకు కాంగ్రెస్ రంగు వేస్తేనే లక్ష రూపాయలు ఇస్తా అని సారథులు పెట్టారు. 77500 రూపాయలు అప్పుగా పెట్టారు. ప్రతి ఒక్కరు మీద 3920 కోట్లు కట్ట వలసి వచ్చింది. దేశంలోనే ఆసరా పెన్షన్ 2 వేల రూపాయలు ఇస్తున్నది. తెలంగాణ మాత్రమే ఆడ పిల్లలకు ప్రభుత్వం పాఠశాలలో ఐజనికి కిట్స్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. ప్రభుత్వ పథకాలు మహిళలకు ఇస్తున్నప్పుడు ఏ పార్టీ అని అడిగి ఇచ్చారా అని మహిళలను అధికారులను, నాయకులకు ఏ ఒక్కరికి కూడా లంచం ఇవ్వవద్దు అని, కరోనా సమయంలో బియ్యం అందజేసి ఒక్కొక్కరికి 1500 రూ. అందజేశారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీన్, వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేస్, కౌన్సిలర్ కొలనుపాక గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, గ్రామసర్పంచ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కులసంఘాల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చేస్తున్నారు : ఎమ్మెల్యే చిరుమర్తి



రామన్నపేట, అక్టోబరు10 ప్రభాతవార్త

కులసంఘాల అభివృద్ధికి సి.యం కే.సీ.ఆర్ ఎనలేని కృషిచేస్తున్నారని, ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు ఆయన అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గౌడ, పద్మశాలి, పల్లెదవకాన, సి.సి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శుకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులసంఘాల భవనాల ఏర్పాటుతో పాటు ప్రజలకు అత్యవసరంగా ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు, మారుమూల గ్రామాలకు రోడ్లతో పాటు పేదలకు వైద్యసదుపాయల ఏర్పాటుకు పల్లెదవఖానాలను నిర్మించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీజగన్‌మోహన్, ఎం.పి.పి జ్యోతి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సంధ్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచి ఎడ్ల మహేంధర్‌రెడ్డి తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, బొక్కా మాధవరెడ్డి, బందెల రాములు, పిట్ట కృష్ణారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, బత్తుల శంకరయ్య, గుత్తా నర్సిరెడ్డి, పోతరాజు సాయికుమార్, ఉప్పు ప్రకాష్, రామిని రమేష్, అంతటి రమేష్, మల్లం మల్లయ్య, బాలగోని శివ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల కడుపు నింపేందుకు అల్పాహార పథకం : ఎమ్మెల్యే



హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 6 : పేద విద్యార్థులకు ఒక వైపు ఆకలితో అలమటించకుండా కడుపు నింపుతూ మరో వైపు బలవర్ధకమైన అల్పాహారాన్ని అందించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా మున్సిపాలిటీలోని అనుముల ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారాన్ని కూడా అందించే పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఏవిద్యార్థి ఆకలితో అలమటించకుండా ఉండేందుకు సీఎం కేసీఆర్ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎమ్ఈవోలు బాలునాయక్, తరి రాము, ప్రధానోపాధ్యాయులు చంద్రుడునాయక్, ఉపాధ్యాయ నాయకులు మందికంటి మధు, నెమలి వెంకటరెడ్డి, కట్టా మధు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, కూరకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ప్రసాద్‌నాయక్, నల్లబోతు వెంకటయ్య, ఎన్నమల్ల సత్యం, మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి, సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, చల్లా మట్టారెడ్డి, సైదాచారి, అన్వర్, షకీల్, బుర్రి మొగులయ్య, కాశయ్య, ప్రసాద్, మురళి, జూపల్లి కృష్ణ, భానుప్రకాష్, నగేష్, రాంబాబు, సైదులు, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం : కోమటిరెడ్డి

## జనసంద్రంగా నార్కట్‌పల్లి మండల కేంద్రం

## 5000 బైక్‌లతో వెంకట్‌రెడ్డి ర్యాలీ



నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని భువనగిరి ఎంపి, పిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైద్రాబాదునుండి నకిరేకల్‌కు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ర్యాలీగా వస్తుండగా మార్గ మధ్యలో నార్కట్‌పల్లిలో మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గత 10 ఏళ్లనుండి తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని, మహిళలకు రూ.2500 చొప్పున పెన్షన్, ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, దివ్యాంగులకు రూ.4000 పెన్షన్, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. నార్కట్‌పల్లిలో నైజామ్ కాలంలో ఏర్పాటు చేసిన బస్‌డిపోను గతంలో ఎత్తివేసేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్‌రెడ్డిపై ఒత్తిడి తీసుకొచ్చి డిపోను ఎత్తివేయకుండా కాపాడామని, ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి డిపోను పూర్తిగా ఎత్తివేశారని విమర్శించారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నార్కట్‌పల్లి బస్‌డిపోకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. చిట్యాల, నార్కట్‌పల్లి, నకిరేకల్, కట్టంగూరు మండలాలలో తనకు స్వాగతం పలుకుతున్న ప్రజాదరణ చూస్తుంటే నకిరేకల్ శాసన సభ్యులుగా వేముల వీరేశం విజయం సాధించినట్లుగా అప్పుడే అనిపిస్తుందని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు డిపాజిట్ రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 12 శాసన సభస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా నకిరేకల్ నల్లగొండ ప్రాంతాలు నాకు రెండు కళ్ళలాంటివని అన్నారు. కార్యక్రమానికి ముందుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అసలే శుక్రవారం సంత కావడంతో మూడు రంగుల జెండాలతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో రోడ్లన్నీ పూర్తిగా మువ్వన్నెలమయంగా మారిపోయాయి. మాజి శాసన సభ్యులు వేముల వీరేశం టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన తొలిసారి నకిరేకల్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మరియు వేముల వీరేశంలకు పంతంగి టోల్ గేట్ నుండి భారీగా కార్లతో ర్యాలీగా నాయకులు కార్యకర్తలు వారిరువురికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పుల్లెంల అచ్చాలు, జెరిపోతుల భరత్, మట్టిపల్లి శ్రీను, సిద్దగోని స్వామి గౌడ్, బింగి కొండయ్య, సామ నరేందర్ రెడ్డి, వేముల నర్సింహ్మా, వేముల సత్తయ్య, బింగి మహేశ్, గడ్డం పశుపతి, ఇడుకుళ్ళ భిక్షమయ్య, సంపత్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సహకార కేంద్ర బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి



నల్గొండ 06 ప్రభాతవార్త : సహకార కోఆపరేటివ్ బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సహకార ఉద్యోగులను జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, విదేశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు రుణాలు అందిస్తూ అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందని పేర్కొన్నారు. సహకార ఉద్యోగుల హెచ్ఆర్ పాలసీ, సింగిల్ విండో డైరెక్టర్ల గౌరవ వేతనం పెంపు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. ఏకరూప మానవ వనరుల పథకం ద్వారా సహకార ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారని తెలిపారు. సహకార బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, కోడి సుష్మ, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, డిసిసిబి సిఈవో మదన్మోహన్, కనగల్ ఎంపిపి కరింపాషా, కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్



**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 6 :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా వంట రూము క్లోజ్‌గా ఉండాలని, వస్తువులు ఐజీనిక్‌గా ఉండాలని పలు సూచనలు చేశారు. అదే విధంగా సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజుకుమార్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఎమ్ఈవో బాలునాయక్, ప్రధానోపాధ్యాయుడు చంద్రుడునాయక్, నెమలి వెంకట్‌రెడ్డి, మంచికంటి మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, అధికార ప్రతినిధులు సాముల రాంరెడ్డి, కాల్వ శ్రీనివాసరావులు శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం హుజూర్‌నగర్‌లో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉండటం వలన ఒక్క న్యాయమూర్తే వాటిని విచారించటం మూలంగా తీవ్ర ఆలస్యం జరగడంతోపాటుగా న్యాయమూ ర్తిపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడ్డ కారణంగా బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు అనేక మార్లు హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయమని విజ్ఞప్తి చేయడంతో పాటుగా హైకోర్టు కూడా హుజూర్‌నగర్‌కు నూతన కోర్టు మంజూరు కొరకు సిఫారసు చేయడంతో ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం హుజూర్‌నగర్‌కు జివో.ఎం.ఎస్.నెం.60 ద్వారా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కాగా నూతన కోర్టు మంజూరు పట్ల న్యాయవాదులు హర్ష ం వ్యక్తం చేశారు. నూతన కోర్టు మంజూరుతో కేసులు త్వరితగతిన విచారణకుమార్గం సులభతరమైనట్లు వారు సంతోషం వ్యక్తం చేశారు.

## మరో మానవీయ పథకానికి శ్రీకారం

**బడి పిల్లలకు శుక్రవారం నుంచి సీఎం బ్రేక్‌ఫాస్ట్**

**-పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



**దేవరకొండ ప్రభాతవార్త :** దేవరకొండ పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మరో మానవీయ పథకానికి శ్రీకారం చుట్టారు. బడి పిల్లలకు శుక్రవారం నుంచి సీఎం బ్రేక్‌ఫాస్ట్ అమలు చేయడం జరుగుతుందని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండజిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అనంతరం విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 10తరగతుల విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే చిన్నారుల్లో తలెత్తే పౌష్టికాహారం లోపానికి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్ పేరుతో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, డీఈఓ భిక్షపతిచ ఎంఇఓ మాతృ నాయక్, హెచ్ఎమ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులను పట్టించుకోని బ్యాంకుల అధికారులు

- దురుసుగా ప్రవరిస్తున్న క్యాషియర్ అంజయ్య
- మాటలతో మభ్యపెట్టి నోట్లను నొక్కేస్తున్న క్యాషియర్



**రామన్నపేట, అక్టోబరు6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంకు అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఇక్కడి ఖాతాదారులకు తలనొప్పిగా మారింది. బాధిత బ్యాంకు కస్టమర్లు తెలిపిన వివరాల ప్రకారం అసలే ఊరికి దూరంగా ఉన్న బ్యాంకు వద్దకు ఉసూరుమంటూ చేరుకున్న ఖాతదారులకు బ్యాంకు లోపలికి వెళ్ళగానే అధికారుల ప్రవర్తన కారణంగా వారికి చుక్కలు కనబడ్తున్నట్లు ఆరోపిస్తున్నారు. తాజాగా ఎస్.బి.ఐ బ్యాంకులో క్యాషియర్‌గా పనిచేస్తున్న సూరెపల్లి అంజయ్య లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి అంజయ్య అనే రైతు వద్ద నుండి డబ్బులు నొక్కేసినట్లు అంజయ్య రామన్నపేట ప్రభాతవార్తతో శుక్రవారం తన గోడును వెళ్ళబోసుకున్నాడు. బ్యాంకులోను కట్టడానికి వచ్చిన అంజయ్య క్యాషియర్ అంజయ్యకు 50,600 రూపాయలు ఇవ్వగా ఐ.టి కట్టిరాపో అని అంజయ్యకు చెప్పి పంపించి 100రూపాయల నోటును తనవద్దే ఉంచుకుని మిగిలిన డబ్బులను ఇచ్చేసి మళ్ళీరమ్మని పంపించాడు. మళ్ళీ వచ్చాక నాకు అంతే ఇచ్చావని దురుసుగా మాట్లాడినట్లు రైతు అంజయ్య తెలిపాడు. గతంలో ఈ క్యాషియర్ అంజయ్యపై అనేక అవకతవకల ఆరోపణలు అనేకం ఉన్నాయి. గతంలో జిల్లా మోహన్‌బాబు అనే ఖాతాదారుడు అంజయ్య చేతివాటం



వలన తొమ్మిది 500నోట్లను కోల్పోయినట్లు తెలిసింది. ఈ విషయంపై సదరు బ్యాంకు మేనేజరు భాస్కర్ వివరణ కోరగా బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు సేవలందించడానికే విధులు నిర్వహిస్తున్నట్లు అంజయ్యపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# నేరేడుచర్లలో ఆధార్ కేంద్రం వద్ద ప్రజల పడిగాపులు

- ఆధార్ నవీకరణకు తీవ్ర అవస్థలు
- తెల్లవారుజామునుండే బారులు

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** నేరేడుచర్లలో ఆధార్ నవీకరణకు ఒక్కటే ఆధార్ కేం ద్రం ఉండటంతో ప్రజలు తెల్లవారుజాము నుండే బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. గతంలో మీసేవా కేంద్రంలో ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేసేవారు. ప్రభుత ్వం ఆపరేటర్‌ను ఇవ్వకపోవడంతో ఆధార్ సేవలు అందించలేకపోతున్నారు. ఇతర మండలాలు, పట్టణాలలో, పోస్టాఫీస్‌లలో ఆధార్ సేవలు కొనసాగిస్తున్నప్పటికీ నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో సాంకేతిక సమస్య రావడంతో సేవలందించ లేకపోతున్నామని పోస్టమాస్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సాంతికేతిక సమస్య పరిష్కారం అయిన వెంటనే నిర్వహిస్తామని పేర్కొన్నారు. దీంతో గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలో మాత్రమే ఆధార్ సేవలు కొనసాగుతున్నాయి. ఒకే కేంద్రం ఉండటం, ప్రతిరోజు 30 నుండి 40 మందికి మాత్రమే సేవలందిస్తుండటంతో ప్రజలు అవసరాలకు అనుగుణంగా సేవలు సరిపోకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు ఉన్న లబ్ధిదా రులు ఈ కెవైసి చేసుకొని వేలిముద్రలు వేయాల్సి వస్తుండటంతో ఆధార్ కేంద్రానికి ప్రజలు భారీ ఎత్తున వస్తుండటంతో సకాలంలో సేవలు అందక ఇబ ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్కరు రెండు, మూడు రోజులు తిరగాలి ్సవస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివిధ



గ్రామాలనుండి ప్రజలు తెల్లవారుజాము నుండి బ్యాంకు తెరవక ముందు బారులు తీరుతున్నారు. ప్రజలు ఆధార్ కార్డు తీసుకొని దీర్ఘకాలం అయినందున నవీకరణ చేసుకోవలసిన పరిస్తితి నెలకొంది. ఫోన్ నెంబర్లు లింక్ చేసుకోవడం, ఇంటి చిరునామా, నూతన వేలిముద్రల నమోదు తదితరాలు చేసుకోవలసి రావడంతో ప్రజలు రోజుల తరబడి ఆధార్ కేంద్రం చుట్టూ తిరగాల్సిన పరిస్తితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధు లు జోక్య ం చేసుకొని మరొక ఆధార్ నవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని స్థానికప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే భాస్కర్‌రావు



**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 6 ప్రభాతవార్త :** విద్యార్థుల సమగ్ర వికాసాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం (సిఎంబ్రేక్‌ఫాస్ట్‌స్కీమ్)ను పట్టణంలోని షాబునగర్(తాళ్లగడ్డ) ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 119 నియోజకవర్గ కేంద్రాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్క పాఠశాలను ఎంపిక చేసి సిఎం బ్రేక్‌ఫాస్ట్‌స్కీమ్ ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ నిరుపేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు విద్యనభ్యసించేందు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం సరిపడా ఆహారం లభించక ఆర్థాకలితో విద్యార్థులు పాఠశాలలకు హాజరవుతున్నారని, విద్యార్థుల శారీరక పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిరుధాన్యాలు(మిల్లెట్స్) అధిక పోషకాలు కలిగిన పదార్థాలతో రోజుకొక ఐటమ్ చొప్పున అల్పాహారం ప్రతి రోజు ఉదయం 8:30గంటలకే తయారు చేసి అందించాలని కోరారు. పాఠశాలలో అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనంలో వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, మూడుసార్లు రాగిజావా అందించి విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్‌చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, అర్బీడీ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, అర్బీడీ చెన్నయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ బంటు రమేష్, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి నాగేశ్వర్‌రావు, మండల పరిషత్ అభివృద్ది అధికారిణి గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఇఓ బాలాజానాయక్, డిఇ ముజాహిద్, తహశీల్దార్ హరిబాబు, మున్సిపల్‌కమిషనర్ పూర్ణచందర్, డిటిసిఎస్ జావిద్, ఆర్ఐ సురేందర్‌సింగ్, ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, కృష్ణకాంత్, ప్రధానోపాధ్యాయులు సారయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 24గంటల విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలం

**మాడ్గులపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు నమి ్మంచి రైతులను మోసం చేస్తుందని జడ్పీటిసి పుల్లెంల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు అధికార పార్టీ నాయకులు, అధికారులు చెబుతున్నారని, మండలంలో మాత్రం రోజుకు 12గంటల కరెంట్ మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కెసిఆర్ మాటలు నమ్మి విద్యుత్ బోరుబావుల కింద సాగు చేసిన పంట పొలాలు పొట్ట దశలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేని కారణంగా పొలాలు ఎండిపోతున్నాయన్నారు. ఎండుతున్న పంట పంటలను రక్షించుకునేందుకు రైతులు ఎన్నిసార్లు విద్యుత్ లైన్‌మెన్, ఏఈలను సంప్రదించిన ఓవర్‌లోడ్ అని చెప్పి తప్పించుకుంటున్నారన్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులు తమ పద్ధతి మారు ్చకుని 24 గంటలు కాకున్నా కనీసం 18గంటలు సక్రమంగా విద్యుత్ సరఫరా



చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండలంలోని రైతులతో రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాక్షుడు బట్టు మాదవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు పుల్లెంల నర్సింహా, కార్యదర్శి రాయంచు జానయ్య, జిల్లా ఎస్‌సిసెల్ కార్యదర్శి అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్

**వేములపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాగర్ నీటి విడుదల పట్ల హర్షం వ్యక్త చేస్తూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ఎగువన వర్షాలు సరిగా కురవకపోవడంతో సాగర్ ప్రాజెక్టులో సరిపడా నీరు లేక ఎడమ కాల్వకు సాగునీరు అందించే అవకాశం లేకపోయిందన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతుల ఇబ్బందులను గమనించిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, మిర్యాలగూడె ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఎడమ కాల్వకు సాగునీరు సరఫరా చేయాలని సీఎం కెసిఆర్‌కు విజ్ఞప్తులు చేశారని తెలిపారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించి శుక్రవారం సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని సంబందించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. సాగర్ నీటి విడదల



చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ తరపున మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత భాస్కర్‌రావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్ట మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌరు శ్రీనివాస్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, కాట్రగడ్డ రాజగోపాల్‌రావు , మజ్జిగపు చినలింగారెడ్డి, ఎర్రబెల్లి చంటి, తంగేళ్ల సైదిరెడ్డి, రాంబాబు, సునీల్, పల్లపు రమేష్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను వెంటనే జిల్లాగా ఏర్పాటు చేయాలి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, కాంగ్రెస్‌నాయకులు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిఎల్అర్ మాట్లాడుతూ మిర్యాలగూడను జిల్లా చేసే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరైంది కాదన్నారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంలో తాను కృషి చేస్తున్న అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు మిర్యాలగూడకు రానున్న మంత్రి కెటిఅర్‌తో ప్రకటన చేయించాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, బెజ్జం సాయి, కౌన్సిలర్ జాని, అబ్దుల్లా, పోలగాని వెంకటేష్‌గౌడ్‌లు పాల్గొనగా దీక్షలో యువజన విభాగం నాయకులు కిషన్‌నాయక్, చంటి, అశోక్, జమీర్, సతీష్, బాలాజీనాయక్, యూసుఫ్, సందీప్‌లు దీక్షలో కూర్చోగా జిల్లా సాధనసమితి నాయకులు డాక్టర్ జాడి రాజు, జయరాజు, సైదులు, జ్వాల వెంకటేశ్వర్లు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# హెలిప్యాడ్, సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



తెలంగాణ ర్యాష్ట బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటిశాఖమంత్రి కె.తారక రామా రావు ఈనెల 10న మిం ్యాలగ ాడకు రానున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపా రు. మంత్రి కెటిఅర్ మిర్యాలగూడ నియోజకవర్గాన్ని పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేసి అనంతరం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అన్నిశాఖల అధికారులతో కెటిఅర్ పర్యటనపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలాన్ని, వైకుంఠదామాన్ని, ప్రగతి నివేదన సభ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, అర్డీఓ చెన్నయ్య, డిఎస్‌పి వెంకటగిరి, మున్సిపల్‌కమిషనర్ పూర్ణచందర్‌రావు, కౌన్సిలర్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఅర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

**తుంగపాడ్(మిర్యాలగూడ రూరల్), అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన 150మంది కాంగ్రెస్, టిడిపి, సిపిఎం పార్టీలకు చెందిన కార్య కర్తలు పాక్స్ చైర్మన్ శాగం అదిరెడ్డి,సారెడ్డి శ్రీని వాస్‌రెడ్డి, తుమ్మల ఫణికుమార్, గ్రావ ంశాఖ అధ్యక్షులు బత్తుల లక్ష్మ య్య, మచ్చ లక్ష్మయ్య అధ్వర్యంలో శుక్రవారం అ పార్టీలకు రాజీ నామా చేసి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లవ ాతు భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కం దువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభ ు త్వం చ ేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు అకర్షితులై పలువురు బిఅం ఎస్‌లో చేరుతున్నారన్నారురాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, బిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల రైతుబంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆశా కార్యకర్తల రాస్తారోకో

**పెన్‌పహాడ్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**



ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు సీఐటీయు ఆద్వర్యంలో నిరవధిక సమ్మెలో బాగంగా మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు పని ఎక్కువ, జీతం తక్కువ అని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా వారికి పిక్స్డ్ వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు గోవర్ధనమ్మ, ఇందిరా రమణ, జ్యోతి, నీలమ్మ, కనకమ్మ, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తోపుచర్లలో బతుకమ్మ చీరల పంపిణీ

**మాడ్గులపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగను పురస్కరించుకుని మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరలను శుక్రవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో సర్పంచ్ మంగ యాదగిరి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, ఎంపిటిసి కత్తి కనకారెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోరెండ్ల సునిత, వార్డు సభ్యులు మంగ నాగరాజు, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, అజయ్‌కుమార్, రవి, చంద్రకళనాగమ్మ, నర్సమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంఘం శరణం గచ్ఛామి ఉచిత నాటక ప్రదర్శన

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 7న సంఘం శరణం గచ్ఛామి అనే ఉచిత సాంఘీక నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్‌కులాల సహాయ సంచాలకులు శ్రీనివాస్, ఎఎస్ డబ్ల్యూఓ వెంకటకృష్ణలు తెలిపారు. శుక్రవారం స్థానికంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర, అశయాలు, లక్ష్యాలు ప్రతిభింబించేలా అభ్యుదయ అర్ట్స్ అకాడమీ హైద్రాబాద్ వారిచే సాయంత్రం 5:30గంటలకు ప్రారంభమయ్యే సాంఘీక నాటకాన్ని స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభిస్తారని వారు తెలిపారు. నాటకాన్ని వీక్షించేందుకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పౌరులు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

# అమరవీరుల అశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ శివారులోని మైనం కిషన్‌రావు స్మారక భవనాన్ని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్‌చౌక్ మీదుగా వందలాది వాహనాలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తాళ్లగడ్డ వద్ద జెండా అవిష్కరించారు. అనంతరం బైక్‌ర్యాలీగా యాద్గార్‌పల్లి, ఉట్లపల్లి మీదుగా తక్కెళ్లపాడ్ వరకు ప్రదర్శన చేశారు. గ్రామ శివారులో నిర్మించిన నర్సింగ్ చంద్రయ్యగౌడ్ స్థూపాన్ని అవిష్కరించారు. 39వ వర్ధంది సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన మాట్లాడుతూ మండలంలోని యాద్గార్‌పల్లి, ఉట్లపల్లి, తక్కెళ్లపాడ్, తడకమళ్ల, దొండవారిగూడెం గ్రామాల్లో ప్రజా చైతన్యం ఎక్కువగా ఉండేదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో ఈ గ్రామ ప్రజలు విరోచితంగా పోరాడారని గుర్తు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. ఎర్రజెండా పక్షాన ఎంతో మంది



నాయకులు పోరాటాలు సాగించి దుండగుల చేతిలో హత్యకు గురయ్యారని, వారి అశయ సాధన కోసం నేటి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, మంగారెడ్డి, పరుశురాములు, చౌగాని సీతారాములు, తిరుపతి రాంమూర్తి, వైస్ఎంపిపి పాదూరి గోవర్ధన, రొండి శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

త్రిపురారం,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



సబ్బండవర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను ,క్రీడా కిట్‌లను పంపిణి చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడతూ గీత మత్స్య,కమ్మరి, చేనేత ,తదితర కుల వృత్తులను కాపాడటంతో పాటు వారి స్వాలంబనకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు వారు నేసిన చీరలను ప్రభుత్వం కొలుగోలు చేసి బతుకమ్మ పండగకు పంపిణి చేస్తుందన్నారు.ప్రభుత్వం గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు అవసరమై క్రీడా కిట్లను అందజేస్తుందన్నారు. అంతకుముందు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతి, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ,బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.నరేందర్, పామోజు వెంకటాచారి, ఎంపిడివో అలివేలు మంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షం రాజు, పార్టీ నాయకులు రామచంద్రయ్య, కామర్ల జానయ్య , ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎపిఎం అశోక్‌కుమార్, సర్పంచ్ కలగాని శ్రవణ్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, వార్డు సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

త్రిపురారం,6సెప్టెంబర్,ప్రభాతవార్త:

బంగారు తెలంగాణ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక విజన్ , నిర్ధిష్టమైన కార్యాచరణతో గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని అల్వాల్ పాడ్ గ్రామంలో 20లక్షల రూపాయల ఉపాధిహామి నిధులతో చేపట్టిన గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనం, అంతర్గత ససి రోడ్లు, స్మశాన వాటికలను ఆయన ప్రారంభిం చారు.అనంత ˇరం సర్పంచ్ చెవుల రామయ్య అధ్యక్షతన జరిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడెంలను, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి వాటికి సొంత భవనాలను నిర్మించడంతో పాటు అంతర్గత సిసిరోడ్లు, డ్రైనేజి, డంపింగ్‌యార్డు .ప్రజల అవసరాలు సంక్షేమం ,అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి బాసటగా నిలవాలని అన్నారు..ో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్,ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ,బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.నరేందర్, పామోజు వెంకటాచారి, ఎంపిడివో అలివేలు మంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షం రాజు,ఏఈలు గార్లపాటి వెంకట్‌రెడ్డి, , రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి బి. రమాదేవి,రైతుబంధు జిల్లా సమితి సభ్యులు ఏ.శ్రీనివాస్‌రెడ్డి ,సర్పంచులు సుశీల్ నాయక్, కలగాని శ్రవణ్, రామచంద్రయ్య, జానయ్య ,శ్రీనివాస్,వెంకన్నయాదవ్, ధనలక్ష్మి, గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, ,వెంకటేశ్వర్లు, వెంకన్న,సైదులు, చెన్నాలు, పంచాయతీ కార్యదర్శులు గందె అశోక్, షేక్ జాఫర్; ఉప సర్పంచ్ సేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు అదార్ అప్డేషన్ తప్పనిసరి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

సిసిఐకి పత్తి విక్రయించాలనుకునే రైతులు తమ అదార్‌కార్డు అప్డేషన్ చేసుకోవడంతో పాటు మొబైల్ లింక్ తప్పనిసరి అని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య శుక్రవారం తెలిపారు. భారత పత్తి సంస్థ(సిసిఐ) క్వింటా పత్తి రూ.7020 మద్దతు ధర అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అధార్, బ్యాంక్ ఖాతా అనుసంధానం ఉన్న ఖాతాలో నగదు జమ చేయబడుతుందని చైర్మన్ పేర్కొన్నారు. పత్తి అమ్మకానికి తెచ్చే రైతులు తప్పని సరిగా మనుగడలో ఉన్న అధార్‌కార్డు బ్యాంక్ ఖాతాతో అమ్మకానికి తీసుకొని రావాలని కోరారు

## బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

చింతలపాలెం అక్టోబర్ 6 ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమె మ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులు, కార యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి సిఎం కెసిఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. పార్టీ బలోపేతానికి ˇత్రి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాలల్లోబూత్ లెవల్ కమిటిల ద్వారా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 30ఏళ్ల పాలనలో నియోజకవర్గం అభివృద్ధి శూన్యమనా న్నరు. ఈ నాలుగేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, జడ్‌పిటిసి చంద్రకళ, ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఅర్ టెక్నాలజీ సహాయంతో దొరికిన మొబైల్ ఫోన్

తిరుమలగిరి సాగర్, అక్టోబరు 06, ప్రభాతవార్త:



సీఈఐఅర్ టెక్నాలజీ సహాయంతో పోయిన మొబైల్ ఫోన్‌ను తిరుమలగిరి సాగర్ ఎస్ఐ సురేష్‌కుమార్ పట్టుకున్నారు. తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన జానపాటి కోటయ్య అనే వ్యక్తి పది రోజుల క్రితం డొక్కలబావితండా వెళ్లి వస్తుండగా తన మొబైల్ ఫోన్ పోయింది. దీంతో అతను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తాను పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఅర్ టెక్నాలజీ సహాయంతో అడవిదేవులపల్లి మండలం బంగారికుంటతండా గ్రామం నందు టేస్ చేసి శుక్రవారం బాధితునికి ఎస్ఐ సురేష్‌కుమార్ అందజేశారు. దీంతో ఎస్ఐకి అయన కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యాపేట వార్త

## తెలంగాణ సంస్కృతికి సంప్రదానికి ప్రతీక బతుకమ్మ

పెన్‌పహాడ్, అక్టోబర్ 6,



ప్రభాతవార్త తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఎంపీటీసీ మామిడి రేవతి పరంములుతో కలిసి గ్రామంలో మహిళలకు బతుకమ్మ కానుగా తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు చీరె అపురూపంగా పండుగ పూట నచ్చిన చీరె కట్టుకుని మురిసిపోతూ ఉంటే ఆ ఇంటికి వచ్చే కళ వేరు అని ఆ కారణంగా కేసీఆర్ ప్రతి ఇంటికి కళను తీసుకురావాలనే ఉద్దేశంతో చీరలను పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, వార్డు సబ్యులు జినుకల నాగార్జున, ఉపేందర్, చెన్న రెడ్డి, హనుమంతు రెడ్డి, తాటి పాముల, వంశీచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డుతోనే ఆరోగ్య రక్షణ

పెన్‌పహాడ్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:




కేంద్ర ప్రబుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆద్వర్యంలో ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డుతోనే ఆరోగ్యానికి రక్షణ చేకూరుతుందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మదు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల వైద్య సౌకర్యం అందుతుందని అందుకు నిదర్శనమే మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన ద్వారా జుట్టుకొండ మట్టయ్య కడుపులో నొప్పితో బాధపడుతూ సూర్యాపేటలోని విజయక్రిష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని సుమారు రెండు లక్షల వరకు ఖర్చు కాగా ఈ కార్డు ఆయన ఆరోగ్యానికి రక్షణ కల్పించిందని తెలిపారు. ఇంకా ఆయుష్మాన్ భారత్ కార్డు పొందని వారు ఈ కార్డును పొందుకోవాలని తెలిపారు.

## వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

కొండమల్లేపల్లి 06 ప్రభాతవార్త

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో పత్తి చేన్లను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత విధానంలో పత్తి పంట సాగు చేయడం వలన పత్తి పంట ఒకేసారి క్రాప్ దిగుబడి వస్తుందని దీంతో మళ్లీ యాసంగి సాగుకు వేరే పంటను సాగు చేసుకోవచ్చని అన్నారు. పత్తికి రసం పీల్చే పురుగు సోకితే వెంటనే మోనో పాస్పరస్ 1.8 ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి కొట్టాలని పత్తి చేనుకు ఏలాంటి పురుగు వల్ల నష్టం కలిగినట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఆయన వెంట ఏఈఓ సురేష్, రైతులు లాలయ్య, ధనయ్య, ముత్తయ్య, నర్సింహ్మా, ముత్యాలు, చంద్రయ్య, లాల్ మహ్మద్, అంజయ్య, బుచ్చయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# భువనగిరి టికెట్ బీసీకి ఇచ్చిన కలిసి పనిచేస్తా, కాంగ్రెస్‌ని గెలిపిస్తా

**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి కాంగ్రెస్ టికెట్ బీసీలకు ఇచ్చిన తాను ముందుండి అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా సంతోషంగా పార్టీ కోసం పనిచేయడం, భువనగిరి జిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే తన లక్ష్యమని అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శని నా నెత్తిలో కూర్చుని బీఆర్ఎస్ పార్టీలోకి నాలుగు రోజులు వెళ్లాను కానీ, నా మనసు, నా ఆత్మ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల చుట్టే తిరుగుతుండేది అని అనిల్ రెడ్డి అన్నారు. ఆవేశంగా అనాలోచితంగా పరిస్థితుల నేపథ్యంలో తీసుకున్న నిర్ణయాలతో కొద్ది రోజులు అటుగా వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. నా భార్య సైతం మీరు ఉండాల్సింది ఇక్కడ కాదు, అక్కడ కాంగ్రెస్ పార్టీలో అని చెప్పడం, అభిమానులు పార్టీ క్యాడర్ నిరంతరం ఫోన్‌ల ద్వారా ఆహ్వానించడం, అంతేకాకుండా ఢిల్లీ స్థాయి నాయకులు కూడా పార్టీలోకి రావాలని కోరుకునే నేపథ్యంలో కన్న తల్లి లాంటి నా పార్టీలోకి వచ్చానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి 9 సంవత్సరాల తర్వాత ప్రజలు గుర్తుకువచ్చారా బీసీ బంధు, ఎస్సీ బంధు, గృహలక్ష్మి, పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని ఆయన ఆరోపించారు. నిజమైన పేద లబ్ధిదారులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వ ఆటలు ఇక సాగవని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక



భరతం పడతామని అన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో సైతం అవేపతకాలు కొనసాగిస్తాం వంట గ్యాస్ 500, ప్రతి గృహిణికి నెలకు రూ.2500, రైతు రుణమాఫీ ఒకేసారి 2 లక్షలు, పేద విద్యార్థులకు 5 లోల వరకు స్కాలర్షిప్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు ప్రతి సంవత్సరం రూ.15వేలకు ప్రతి ఎకరానికి కూలి రైతులకు రూ.12వేలు ఇస్తామని, కాంగ్రెస్ మనీఫెస్టె అమలు చేస్తామని, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొనకొండ వనిత, మహిళ అధ్యక్షరాలు కాలేరు, శ్రీలత, రజిత, బ్లాక్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, డి.రాములు, కుక్కదుగు సోమయ్య, పిట్టల బాలరాజ్, బిసుకుంట్ల సత్యనారాయణ, అంగడి నాగరాజ్, ఎండి.నజీర్, ఆదినారాయణ, చల్లగురుగుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే కేసీఆర్ ఆయిల్ ఫామ్ సాగు తోటలను ప్రోత్సాహకాలను అందజేస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరికిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం కురాకుల హరిప్రసాద్‌కు చెందిన 40 ఎకరాల సాగు భూమిలో ఆయిల్‌ఫామ్ మొక్కలను రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆయిల్‌ఫామ్ సాగు తోటలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ .. వరి, పత్తి, కంది లాంటి పంటలనే కాకుండా ఆయిల్‌ఫామ్ సాగు తోటలతో రైతులకు ఆర్థికంగా ఎంతగానే ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఆయిల్‌ఫాం ఒక కార్పొరేషన్ స్థాపించి దానికి చైర్మన్‌ను నిర్మించి రైతులకు సబ్సీడీతో మొక్కలను అందించి సబ్సీడీతో డ్రిప్పులను అందజేస్తుందని తెలియజేశారు. ఈ సాగుతో రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులకు ప్రజలకు కల్తీ లేని, తక్కువ ధరలకు విక్రయ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,సమాచార హక్కు చట్టం మాజీ కమీషనర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో రైతులు కోసం ప్రతి రోజు ఆలోచించే ముఖ్యమంత్రి కేసిఆర్ అని, అందులో భాగంగా



రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ఆయిల్‌ఫాం సాగుతోటలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలిస్తుందని ఆయన అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రజలు కూడా మరొకసారి ఆయన పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ మేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మదర్‌డైరీ డైరెక్టర్ రచ్చలక్ష్మీనరసింహారెడ్డి, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకోబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, రైతు సమ్వయ కమిటీ జిల్లా సభ్యులు దబ్బేటి శైలజ, జంగ శ్రీను,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపెళ్ళి కళ్యాణ్‌చక్రవర్తి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, వ్యవసాయ అధికారులు, హర్టికల్చరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

శుక్రవారం తుర్కపల్లి మండలంలో గల మిషన్ భగీరథ జిఎల్‌బిఆర్ పంప్ హౌజ్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అక్కడే వంట-వార్పు చేపట్టి అనంతరం తుర్కపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం తుర్కపల్లి చౌరస్తాలోని తెలుగుతల్లి విగ్రహానకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ..మిషన్ అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ..మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల ప్రజలందరికీ నీరు అందిస్తున్న వాళ్లు మాత్రం పస్తులు ఉండాల్సి పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న పదివేల లోపే వేతనం ఇస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని లేని యెడల కనీస వేతనం అమలు చేసే వరకు పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగి ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్లో చూపించుకునే పరిస్థితిని అధిగమించచం కోసం ఈఎస్ఐ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పని చేస్తున్న క్రమంలో పోలీసులు గుర్తింపు కార్డు లేక పోవడంతో ఆపివేస్తున్నారని వెంటనే



కనీస గుర్తింపు కార్డు ఇవ్వాలని రాత్రి వేళలో విధులు నిర్వహిస్తూ ప్రమాదాలు గురవతున్నందున టార్చ్‌లైట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎమ్మార్వోలకి కలెక్టర్‌కు మిషన్ భగీరథ ఎస్ఈ లకు దశలవారిగా ఆందోళన చేసి వినతి పత్రాలు ఇచ్చామని అయినా కనీస చలనం లేదని విమర్శించారు. పూర్తిస్థాయిలో నీళ్ల బంద్ చేస్తే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని నీళ్ల బందు చేసే కార్యక్రమం నిలిపివేశామని వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందిచకపోతే నీళ్ల బంద్ చేయడం కోసం కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మిషన్ భగీరథ కాంట్రాక్టర్, ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, సంపత్, కుమారస్వామి, ప్రసాద్, జిల్లా నాయకులు సిద్దయ్య, మహేష్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## క్రీడాసామాగ్రి కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడాభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి క్రీడలను ప్రో త్సహిస్తుందని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీ తావ ౕహేందర్‌రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి సరఫరా అయిన క్రీడా కిట్లను ఆమె పంపిణీ చేశారు. గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గీతారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డీఆర్‌డీవో నాగిరెడ్డి, డీపీవో సునంద, జిల్లా క్రీడల అధికారి ధనుంజయ, ఎంపీడీవో బీ.యాద ౕగిరి, ఎంపీవో పద్మావతి, సర్పంచ్‌లు మాధవి మల్లేశం, మంజుల, జిల్లా క్రీడా అధికారులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి




## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విఫ్ సునీత

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలంలోని మూడు గ్రామాలలో ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రూ.05కోట్ల70లక్షలతో ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. మహబూబ్ పేట గ్రామంలో రూ.3కోట్ల60లక్షలతో మహబూబ్‌పేట నుండి బాపనిగూడెం వరకు బిటిరోడ్‌కి శంకుస్థాపన చేశారు. మర్రిగూడ గ్రామంలో రూ.20లక్షలతో గ్రామపంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు. చోల్లేరు గ్రామంలో రూ.1కోటి50లక్షలతో చోల్లేరు నుండి జమ్మాపూర్ వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన, రూ.8లక్షలతో బీసీ కమిటీ హాల్ మరియు రూ.10లక్షలతో యూత్ బిల్లింగ్ ప్రారంభోత్సవం, రూ.20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.

## పలు భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నూతన ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ పశు వైద్య ఉప కేంద్రం భవనాలను శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యుడు డా.గాధరికిషోర్‌కుమార్, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ మేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మదర్‌డైరీ డైరెక్టర్ రచ్చలక్ష్మీనరసింహారెడ్డి, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకోబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, రైతు సమ్వయ కమిటీ జిల్లా సభ్యులు దబ్బేటి శైలజ, జంగ శ్రీను,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపెళ్ళి కళ్యాణ్‌చక్రవర్తి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, వ్యవసాయ అధికారులు, హర్టికల్చరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శనలు

**భువనగిరి ప్రభాతవార్త:**

ఈనెల 10, 11 తేదీలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన సాయంత్రం 6:30 గంటలకు చౌటుప్పల్‌లోని కళాశ్రీ ఫంక్షన్ హాలులో, 11వ తేదీన సాయంత్రం 6:30 గంటలకు భువనగిరిలోని వైఎస్ఆర్ గార్డెన్స్‌లో సంఘం శరణం గచ్చామినాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా ప్రజలు, అంబేద్కర్ సంఘ నాయకులు, పట్టణంలోని వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శనలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నాణ్యమైన విద్య, ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

నాణ్యమైన విద్య, ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రవ్యాప్తంగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించి విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన పథకం సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అన్నారు. కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు తయారయ్యాయని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆహారానికి ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండాలనే ధృఢ సంకల్పంతో ఈ అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల



అవసరాలకు అనుగుణంగా రూ.30 లక్షల తో డైనింగ్‌హాల్, అదనపు తరగతి గదులు, టాయ్‌లెట్స్ వంటి అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధు లు, కౌన్సిలర్లు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధా ్యయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష,అధికార ప్రతినిధులు సాముల రాంరెడ్డి, కాల్వ శ్రీనివాసరావులు శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం హుజూర్‌నగర్‌లో ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో 8 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉండటం వలన ఒక్క న్యాయమూర్తే వాటిని విచారించటం మూలంగా తీవ్ర ఆలస్యం జరగడంతోపాటుగా న్యాయమూ ర్తిపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడ్డ కారణంగా బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు అనేక మార్లు హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయమని విజ్ఞప్తి చేయడంతో పాటుగా హైకోర్టు కూడా హుజూర్‌నగర్‌కు నూతన కోర్టు మంజూరు కొరకు సిఫారసు చేయడంతో ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం హుజూర్‌నగర్‌కు జివో.ఎం.ఎస్.నెం.60 ద్వారా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులుజారీ చేసినట్లు తెలిపారు.. నూతన కోర్టు మంజూరుతో కేసులు త్వరితగతినవిచారణకు మార్గం సులభతరమైనట్లు వారుసంతోషం వ్యక్తం చేశారు.

## నేరేడుచర్లలో ఆశాల ఆధ్వర్యంలో రాస్తారోకో

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద మిర్యాలగూడ -కోదాడ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కనీస వేతనచట్టం ప్రకారం ఆశాలకు ఫిక్స్‌డ్ జీతాలు అమలు చేయాలనే డిమాండ్‌తో గత 12 రోజులుగా నిరంతరంగా సాగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా స్థానికంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆశాలుతమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలంటూ నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని, ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ జీతాలు అమలయ్యే వరకు సిఐటియు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర



నాయకులు కొదమగుండ్ల నగేష్, ఏఐటియుసి నాయకులు ధూళిపాళ ధనుంజయనాయుడు, ముశం నరసింహ, పాతూరి శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను, కోదాటి సైదులు, కాసాని వెంకన్న, ఆశాలు జి.తులసి, కె.రాజ్యం, జి.మంజుల, స్వప్న, బి.లక్ష్మి, పి.జ్యోతి, ధనలక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం సాయంత్రం నేరేడుచర్లలో రూ.80 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుపనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న నేరేడుచర్లనుమున్సిపాలిటీగా ఏర్పాటు చేసి అన్ని వసతులు సమకూరే విధంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అన్ని ప్రధాన రహదారులను విస్తరించి డ్రైనేజీల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు, సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి గతంలో ఏ ప్రభుత్వం మంజూరు చేయని విధంగా అత్యధిక నిధులు మంజూ రు చేసిందని తెలిపారు. పట్టణంలో క్రీడాప్రాంగణం, స్మశాన వాటికల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కౌన్సిలర్లు అలక సరిత, షేక్ బాషా, షేక్ షహనాజ్, లలిత భరత్, తాళ్లూరి సాయి, వేముల నాగమణి, డిసిసిబిడైరెక్టర్ దొండపాటి



అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటిచైర్మన్ మార్కండేయ, మత్స్యసహకార సంఘ చైర్మన్ యామిని వీరయ్య, మండల పరిషత్ వైస్ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చిత్తలూరి పెద సైదులు, మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, సహకార సంఘ చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంత శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, వల్లంశెట్ల రమేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, మేనేజర్ అశోక్‌రెడ్డి, కుంకు శ్రీనివాసరావు, సైదిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సైదిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన బిటి రోడ్ వేయించినందుకు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, గ్రామ సర్పంచ్ కోన కవిత, ఉప సర్పంచ్ కర్ణం నర్సయ్య, మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షులు కర్ణం అరవింద్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శానం వెంకటేశ్వర్లు, శానం రామయ్య, వార్డు మెంబర్లు కర్ణం భద్రయ్య, గీత సోమయ్య, శానం సంపత్ తదితరులు పాల్గొన్నారు.






## స్వయంభు శివలింగమును దర్శించుకున్న ఎమ్మెల్యే శానంపూడి దంపతులు

మేళ్ళచెరువు అక్టోబర్ 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర ్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలి కారు. గోత్ర నామాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు జరిపించు కున్నారు. ఎమ్మెల్యే దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, షేక్ ఇమ్రాన్, బో గాల బాల వెంకటరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజ పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు మండలంలో 15,200 బతుకమ్మ చీరెలు పంపిణీకి సిద్ధం

మేళ్ళచెరువు అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ 15,200 బతుకమ్మ చీరెలు సిద్ధంగా ఉన్నాయని, అన్ని గ్రామాలలో మహిళలకు సక్రమంగా అందజేయాలని అన్నారు. మేళ్ళచెరువులో 4,502 చీరెలు, రామాపురం 2,496, కందిబండ 2029, రేవూరు 1330, హేమ్లతండా, జగ్గతండాలకు 1028, వెల్లటూరు 969, కప్పలకుంటతండా 668, యతిరాజపురంతండా 621, వేపలమాదారం 1,049, వెంకటరామాపురం, యర్రగట్టుతండా 508 చీరెలను స క్రమంగా మహిళలకు అందజేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల గురించి, సమస్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో అన్ని గ్రామ పంచాయితీల కార ్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలేరు తాశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

ఆలేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త:



ఆర్టీఓ ఎమ్మార్వో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో గత 35, 40 సంవత్స రాలుగా స్వీపర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటీయు జిల్లా నాయకులు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో తాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని వారి కనీసం వేతనం పెంచాలని తెలిపారు.

# దళిత బంధు పథకం దేశానికి దిక్సూచి

*అడ్డగూడూరు 06 ప్రభాతవార్త*

ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన దళితుల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు దేశానికి దిక్సూచి అని అర్హులందరికి దశల వారీగా వస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.9.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమిటీ హాల్ భవనంను ప్రార ంభించ ారు. అనంతరం మండల పరిష త్ కార్యాలయంలో రెండో విడత దళిత బంధు లబ్దిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత కుటు ంబాలకు ఏలాంటి పూచికత్తు లేకుండా



దళిత బంధు పథకం ద్వారా రూ.10 లక్షలు ప్రభుత్వం అందిస్తోంది. ఈ డబ్బుతో దళితులు వ్యాపారాలు చేసుకోవచ్చు లేదా వాహనాలు కొనుగోలు చేసి స్వయం ఉపాధి పొందాలన్నారు. లబ్దిదారుడు ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని సూచించారు. లబ్దిదారుడి నుండి రూ.10 వేలతో ప్రభుత్వం భాగస్వామ్యంతో రక్షణ నిధిని ఏర్పాటు చేసి లబ్దిదారుల్లో ఆకస్మికంగా ఏదైన ఆపద వాటిల్లినప్పుడు ఈ రక్షణ నిధి తిరిగి సాయం అందిస్తుందని పేర్కోన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రతి దళితుడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి మరోసారి సిఎం కెసిఆర్‌కు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, ఎంపిటిసి భారతమ్మ, ఎంపిడిఓ చంద్రమౌళి, తహసీల్దార్ శేషగిరిరావు, నాయకులు మహేంద్రనాథ్, జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవగిరి, బాబా మహాజన్, అశోక్, జగన్, అరవింద్, విద్యాసాగర్, పరమేష్, దర్శనాల మహేందర్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎస్సీ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

తుంగతుర్తి 06 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగను పురస్కరించుకోని రాష్ట్రంలోని మహిళలందరికి బతు కమ్మ చీరలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరి ధిలోని గానుగుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని



మాట్లాడారు. తెలంగాణ ఆడబిడ్డలకు పసుపు కుంకుమ కింద సర్కార్ సారేగా ప్రతి ఏటా బతుకమ్మ చీరలను అందించి గౌరవిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సిఎం కెసిఆర్ నేతృత్వంలో సాగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకమైందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలకు వెలకట్టకూడదని చీరలు గౌరవానికి సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీంసింగ్ నాయక్, స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ ఫెలోషిప్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*

మండలంలోని డానియల్ చర్చిలో తుంగతుర్తి నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. తుంగతుర్తి నియోజ కవర్గ ఫాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు పి.డానియల్, చైర్మెన్ కేలోత్ చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు మందుల బాబురావు,



ఉపాధ్యక్షులు బాకి సుధీర్, కాపర్తి సైమన్, ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, జాయింట్ సెక్రటరీ ఎం.సుదర్శన్, జీడి అశోక్, కోశాధికారి కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నగరికంటి సైమన్, గౌరవ సలహాదారులు హానోకు, మిట్టగడుపుల పురుషోత్తం, మీటింగ్ కన్వీనర్స్ గుండ్లపల్లి ఆశీర్వాదం, జిల్లా శాంసన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వాటం సామెల్, బోడ ఇశ్రాయేలు, లాజరస్, స్వామిదాస్ యాదవ్, సీమోను, జాషువా, జయరాజు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మండలాల ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



తిరుమలగిరి పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో రూ.52 లక్షలతో నిర్మించిన వ్యాపార సముదాయ భవనాలను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం తిరుమలగిరి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో రూ.98 లక్షలతో మన ఊరు మన బస్తీ మన బడి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రంతెలంగాణ రాష్ట్రం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవిద్యార్థులకుప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు అందిస్తూ మధ్యాహ్న భోజనంతో పాటు ఇప్పుడు ఉదయం పూట టిఫిన్ ఏర్పాటు చేసిందన్నారు. గతంతో పోల్చుకుంటే రాష్ట్రంలో విద్యలో ముందున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్, వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ మెంబర్ కందుకూరి లక్ష్మయ్య, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, కౌన్సిలర్లు అనసూయ, సరిత, ప్రియలత, సరళ, జ్యోతి, శ్రీలత, ఎంఈఓ శాంతయ్య, పదానోపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటరెడ్డి, యాదగిరి, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 14న ఎంగిలి పువ్వు బతుకమ్మ, 23న దసరా పండుగలు జరుపుకోవాలి

*శాలిగౌరారం 06 ప్రభాతవార్త*

పండుగల తేదిలలో సందేహాలు వచ్చినందున శాలిగౌరారం మండల బ్రహ్మణులు సమావేశమై పండుగల తేదిలను నిర్ణయించారు. ఈ నెల 14న శనివారం రోజున ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ జరుపుకోవాలని, అలాగే దేవి నవరాత్రులు నిర్వహించుకోవడానికి 15న ఆదివారం దుర్గా దేవి విగ్రహాలు ప్రతిష్టించుకోవడానికి కలష స్థాపన చేసుకోవాలన్నారు. 22న ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను, 23న సోమవారం (విజయ దశమి) దసరా పండుగను జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బ్రహ్మణులు వావిలాల వేణునాథ శర్మ, వెంకట్రామశర్మ, సుబ్రమణ్య శర్మ, వెంకటేశ్వర శర్మ, ప్రశాంత్ శర్మ, రామలింగయ్య శర్మ, రామకృష్ణ శర్మ, లక్ష్మినరసింహ శర్మ, వెంకటేశ్వర శర్మ, జయరాములు శర్మ, లక్ష్మిప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

*జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త*

మండల పరిధిలోని సూర్య నాయక్ తండా, నాణ్య తండా, లోయపల్లి, కోడూరు, కోమటిపల్లి, కాసర్లపహాడ్, పర్సాయపల్లి, వేల్పుచర్ల, బొల్లంపల్లి గ్రామాలలో శుక్రవారం ఎంపిపి మన్నె



రుణుక లక్ష్మినర్సయ్య యాదవ్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, ఎంపిటిసిలు బొడ్డు భద్రమ్మ, రామలింగయ్య, రాచకొండ గీతా సురేష్, బిక్కు, సర్పంచ్‌లు స్వాతి రవిందర్ నాయక్, మాణిక్యం, శాంతమ్మ, భద్రయ్య, బాబు, నర్సయ్య, జ్యోతి, కర్ణాకర్, సుజాత యాదగిరి, ఉప సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## తుంగతుర్తిలో మాదిగలకే టికెట్ ఇవ్వాలి

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



తుంగతుర్తి ఎస్‌సి నియోజకవర్గం టికెట్ మాదిగలకు ప్రధాన పార్టీలు కేటాయించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు మాలలకు ప్రధాన పార్టీలు టికెట్ కేటాయించారని ఇప్పుడు మాదిగలకు కేటాయించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగల ఓట్లు 50 నుండి 60 వేల వరకు ఉంటాయని, మాలల ఓట్లు 16 నుండి 17 వేల వరకు ఉంటాయని చెప్పారు. మాదిగలకు ఏ పార్టీ టికెట్ ఇచ్చినా వారికి మద్దతుగా ఉండి గెలిపిస్తామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూడా తుంగతుర్తి నియోజకవర్గం టికెట్ మాదిగలకు కేటాయించాలని అభిప్రాయపడుతున్నారని తెలిపారు. మాదిగలకు ఇవ్వకుండా ఏ పార్టీ విస్మరించిన వారిని సరైన గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి బాలయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, బోడ సునీల్, ప్రశాంత్, అంజయ్య, శ్రీను, గంగరాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలి

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుంగతుర్తి ప్రాంతంలో 20 సంవత్సరాలుగా ఉద్యమంలో ఉండి కొట్లాడానని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు ద్రోహం చేసిందని తెలిపారు. రాష్ట్ర క్యాబినేట్‌లో మాదిగలకు స్థానం లేదని కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. దళిత బంధు, బిసి బంధు పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టారని చెప్పారు. అన్ని కులాలకు లక్ష రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల ముందు రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రుద్రమదేవి, వెంపటి చెరువులను రిజర్వాయర్ చేస్తామని చెప్పి ఇప్పటివరకు అతిగతి లేదని చెప్పారు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగుల భవిష్యత్తు అంధకారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మాట మర్చిపోయి ఎన్నికల ముందు ఓట్ల కోసం కొత్త పథకాలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పుతున్న మాయ మాటలు నమ్మొద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, అమరేందర్‌రెడ్డి, అంబేద్కర్, జమ్మిలాల్, రవి, హాఫీజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే

## ...ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూరు,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలు గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ అడగకుండానే అన్ని సమన్యలను తీరుస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలోగల ప్రైమరీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించి వారి ఆకలి తీర్చడానికి శారీరక పెరగుదలకు ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు మధ్యాహ్నభోజనం, గుడ్లు, రాగిజావ లాంటి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక సదుపాయాలు కలిపించి వారి అభ్యున్నతికి





కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కర్నాటి వెంకటేశంగౌడ్, ఎంపిటిసి పల్లె వెంకన్నగౌడ్, జెడ్పీ సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంఈవో గురువారావు, ఎంపిడివో యాకూబ్ నాయక్, కోఆప్షన్ సభ్యులు ముజ్జు, సర్పంచ్ నందికొండ నర్సిరెడ్డి, ఇడికుడ సర్పంచ్ నల్ల లింగయ్యయాదవ్, మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, వివిద గ్రామాల సర్పంచులు, నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు వినతి:** మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకలు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం బంగారుగడ్డ ప్రాథమిక పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభోత్స వానికి విచ్చేసి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మధ్యాహ్న భోజన కార్మి కులు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రమాదబీమా, కాటన్ దుస్తులు, గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మునుగోడు వార్త

## శివన్న గూడెంలో స్మశాన వాటిక ప్రారంభించిన సర్పంచ్

మర్రిగూడ,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:



గ్రామాల్లో మౌలిక సదుపాయాలకోసం తెలంగాణ ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని శివన్నగూడెం గ్రామ సర్పంచ్ చిట్యాల సబిత యాదాగిరిరెడ్డి అన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధులు12లోల 60వేల రూపాయలతో నిర్మించిన స్మశాన వాటికను శుక్రవారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ,జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి, రవీందర్‌రెడ్డి, మహేందర్, రవి, శ్రీనివాస్, మల్లేష్, గ్రామస్తులు, ట్రైటాన్‌లు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణి

మర్రిగూడ,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని మండలంలోని వట్టి గ్రామంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి పంపిణి కార్యక్రమం నిర్వహించారు. వట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బట్లపల్లి, రాజుపేట తండా లబ్దిదారులకు శుక్రవారం 18 యూనిట్లను అందజేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 100 యూనిట్లను లబ్దిదారులకు అందజేసినట్లు మాజి ఎంపిటిసి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు మ ఆరగోని వెంకటయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, విగ్నేష్, నూకల మల్లేశం, సత్తయ్య యాదగిరి, గొర్రెమల్లయ్య, ముంత శ్రీను, కదారి నరేష్, యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## లారీ, బైక్ ఢీ, మహిళా మృతి

వలిగొండ ప్రభాతవార్త:



లారీ ఢీకొని వహిళా మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని మాందాపురం గ్రామంలో చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు వలిగొండ పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన అడుగుల కిరణ్, లక్ష్మీలు గత కొంతకాలంగా బతుకు తెరువు నిమిత్తం బీబీ నగర్ మండలం రాఘవపురంలో నివాసం ఉంటున్నారు. ఇటీవల కిరణ్ తండ్రి మృతిచెందగా శుక్రవారం ఐదు రోజుల కర్మ కార్యక్రమానికి భార్య లక్ష్మితో మోటార్ సైకిల్‌పై వస్తుండగా మార్గం మధ్యలో మాందాపురం గ్రామం దుర్గమ్మ గుడి వద్దకు రాగానే వెనుక నుండి వస్తున్న లారీ నెంబర్ హెచ్ఆర్ 55 ఏకే 2811 ఢీ కొనడంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. ఢీ కొట్టిన లారీ తప్పించుకొని అతివేగంగా వెళ్తుండగా నాగారం గ్రామానికి రాగా గ్రామానికి చెందిన యువకులు స్కూల్ బస్సును రోడ్డుకు అడ్డంగా పెట్టి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలానికి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితన్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతురాలి భర్త కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

## బతుకమ్మ చీరల పంపిణి

మర్రిగూడ,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ ఆడపడుచులు ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలను పంపిణి చేస్తుందని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ, శివన్నగూడెం, కుదభక్షిపల్లి, ,రాజుపేట తండా, వట్టిపల్లి గ్రామాలలో బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. మండలానికి మొత్తం 10479 చీరలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సురేందర్‌రెడ్డి, మర్రిగూడెం సర్పంచ్ సబిత, ఖుదాభక్షి పల్లి సర్పంచ్ సుదాకర్ నాయక్, రాజుపేట తండా సర్పంచ్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టు పనుల పరిశీలన

డిండి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



డిండి ప్రాజెక్టు వద్ద జరుగుతున్న మరమ్మతులను ఇంజనీర్ చీఫ్( ఆపరేషన్ అండ్ మెయిన్టెనెన్స్ )బి. రాఘవేంద్రరావు శుక్రవారం పరి శీలించారు. డిండి ప్రాజెక్టుకు భవిష్యత్తులో పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం ద్వారా నిరంతరం నీరు అందుతుందని ప్రాజెక్టుకు ఎలాంటి ముప్పు ఉండకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిండి ప్రాజెక్టు వద్ద మరమ్మతు పనులు జరుగుతున్నాయన్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఉన్న అపరాన్ పోర్షన్స్, ప్రాజెక్టు కుడి కాలువ అలుగు వద్ద కూడా మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ల అన్నింటికీ నూతనంగా తలుపులు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. వచ్చేనెలలోనెలలో మరోసారి ప్రాజెక్టు పనుల పరిశీలనకు వస్తానన్నారు. ఆయనవెంట ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఈ. వెంకట్ రాములు. డిప్యూటీ ఈఈ నాగజ్యోతి. డిండి ఈఈ శ్రీధర్ రావు, డిఈ శ్రీనివాసులు, ఏఈ ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## రేణిగుంటలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం రాజాపేట జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ నిధులు రూ. 4,73,000 అంచనా వ్యయంతో గ్రామ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామంలో కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినందుకు జెడ్పిటిసి చామకూరి గోపాల్ గౌడ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపార. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు కొన్యాల వెంకట్ రెడ్డి, ఆడేపు వెంకటేషన, మద్రుగల్ల లక్ష్మి, గొర్రె ఆంజనేయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి ఆర్థిక సహాయం

నాంపల్లి,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:



నర్సింహులు గూడెం గ్రామానికి చెందిన కాటం సైదులు బోరుబండి మీద నుండి కిందపడి గాయాలు కావడంతో నల్లగొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం గ్రామ సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్ సాగర్ ద్వారా తెలుసుకున్న నాంపల్లి ఎంపిపి శ్వేత రవీందర్‌రెడ్డి ఫోన్లో సైదులును పరామర్శించారు. అనంతరం 10వేల ఆర్థిక సహాయం గ్రామ నాయకుల ద్వారా క్షతగాత్రుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సపవట్ సర్ధార్ నాయక్, బిఆర్ఎస్ మండల నాయకులు జాల వెంటయ్య, వార్డు మెంబర్ కొమ్మనబోయిన యాదయ్య, ,పోలగోని కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గృహలక్ష్మీ పథకం: ప్రభుత్వ విప్



ఆలేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం అని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో గృహలక్ష్మీ పథకం , బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై మంజూరైన లబ్దిదారులకు ఆలేరు మున్సిపల్ 162 మందికి ఆలేరు మండల పరిదిలో 280 మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ మంజూరు ఉత్తర్వులు కాపీని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇళ్లకు కాంగ్రెస్ రంగు వేస్తేనే లక్ష రూపాయలు ఇస్తా అని సారథులు పెట్టారు. 77500 రూపాయలు అప్పుగా పెట్టారు. ప్రతి ఒక్కరు మీద 3920 కోట్లు కట్ట వలసి వచ్చింది. దేశంలోనే ఆసరా పెన్షన్ 2 వేల రూపాయలు ఇస్తున్నది. తెలంగాణ మాత్రమే ఆడ పిల్లలకు ప్రభుత్వం పాఠశాలలో ఐజనికి కిట్స్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. ప్రభుత్వ పథకాలు మహిళలకు ఇస్తున్నప్పుడు ఏ పార్టీ అని అడిగి ఇచ్చారా అని మహిళలను అధికారులను, నాయకులకు ఏ ఒక్కరికి కూడా లంచం ఇవ్వవద్దు అని, కరోనా సమయంలో బియ్యం అందజేసి ఒక్కొక్కరికి 1500 రూ. అందజేశారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీన్, వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేస్, కౌన్సిలర్ కొలునపాక గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, గ్రామసర్పంచ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కులసంఘాల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చేస్తున్నారు : ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట, అక్టోబరు10 ప్రభాతవార్త**

కులసంఘాల అభివృద్ధికి సి.యం కే.సీ.ఆర్ ఎనలేని కృషిచేస్తున్నారని, ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు ఆయన అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గౌడ, పద్మశాలి, పల్లెదవకాన, సి.సి రోడ్ల నిర్మానాలకు ఎమ్మెల్యే శుకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులసంఘాల భవనాల ఏర్పాటుతో పాటు ప్రజలకు అత్యవసరంగా ఉపయోగపడే అనేక అబివృద్ధి పనులను చేపడ్తున్నట్లు, మారుమూల గ్రామాలకు రోడ్లతో పాటు పేదలకు వైద్యసదుపాయల ఏర్పాటుకు పల్లెదవఖానాలను నిర్మించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పున్న లక్ష్మీజగన్‌మోహన్, ఎం.పి.పి జ్యోతి, టీఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచి ఎడ్ల మహేంధర్‌రెడ్డి తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, బొక్కా మాధవరెడ్డి, బందెల రాములు, పిట్ట కృష్ణారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, బత్తుల శంకరయ్య, గుత్తా నర్సిరెడ్డి, పోతరాజు సాయికుమార్, ఉప్పు ప్రకాష్, రామిని రమేష్, అంతటి రమేష్, మల్లం మల్లయ్య, బాలగోని శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం : కోమటిరెడ్డి

### జనసంద్రంగా నార్కట్‌పల్లి మండల కేంద్రం

### 5000 బైక్‌లతో వెంకట్‌రెడ్డి ర్యాలీ



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని భువనగిరి ఎంపి, పిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైద్రాబాదునుండి నకిరేకల్‌కు మాజి ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ర్యాలీగా వస్తుండగా మార్గ మధ్యలో నార్కట్‌పల్లిలో మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గత 10 ఏళ్ళనుండి తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని, మహిళలకు రూ.2500 చొప్పున పెన్షన్, ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, దివ్యాంగులకు రూ.4000 పెన్షన్, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెప్పారు.నార్కట్‌పల్లిలో నైజామ్ కాలంలో ఏర్పాటు చేసిన బస్‌డిపోను గతంలో ఎత్తివేసేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్‌రెడ్డిపై ఒత్తిడి తీసుకొచ్చి డిపోను ఎత్తివేయకుండా కాపాడామని, ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి డిపోను పూర్తిగా ఎత్తివేశారని విమర్శించారు.మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నార్కట్‌పల్లి బస్‌డిపోకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.చిట్యాల, నార్కట్‌పల్లి, నకిరేకల్, కట్టంగూరు మండలాలలో తనకు స్వాగతం పలుకుతున్న ప్రజాదరణ చూస్తుంటే నకిరేకల్ శాసన సభ్యులుగా వేముల వీరేశం విజయం సాధించినట్లుగా అప్పుడే అనిపిస్తుందని అన్నారు.జరగబోయే ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు డిపాజిట్ రాకుండా చేయాలని పిలుపునిచ్చారు.జిల్లాలో 12 శాసన సభస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా నకిరేకల్ నల్లగొండ ప్రాంతాలు నాకు రెండు కళ్ళలాంటివని అన్నారు.కార్యక్రమానికి ముందుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు.అసలే శుక్రవారం సంత కావడంతో మూడు రంగుల జెండాలతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో రోడ్లన్నీ పూర్తిగా మువ్వన్నెలమయంగా మారిపోయాయి.మాజి శాసన సభ్యులు వేముల వీరేశం టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన తొలిసారి నకిరేకల్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మరియు వేముల వీరేశంలకు పంతంగి టోల్ గేట్ నుండి భారీగా కార్లతో ర్యాలీగా నాయకులు కార్యకర్తలు వారిరువురికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పుల్లెంల అచ్చాలు, జెరిపోతుల భరత్, మట్టిపల్లి శ్రీను,సిద్దగోని స్వామి గౌడ్, బింగి కొండయ్య, సామ నరేందర్ రెడ్డి, వేముల నర్సింహ్మా, వేముల సత్తయ్య, బింగి మహేశ్, గడ్డం పశుపతి, ఇడుకుళ్ళ భిక్షమయ్య, సంపత్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల కడుపు నింపేందుకు అల్పాహార పథకం : ఎమ్మెల్యే



**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 6 :** పేద విద్యార్థులకు ఒక వైపు అకలితో అలమటించకుండా కడుపు నింపుతూ మరో వైపు బలవర్థకమైన అల్పాహారాన్ని అందించే లక్ష్యంతో సీఎం కేసీఅర్ కృషి చేస్తున్నారని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా మున్సిపాలిటీలోని అనుముల ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారాన్ని కూడా అందించే పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఏవిద్యార్థి అకలితో అలమటించకుండా ఉండేందుకు సీఎం కేసీఅర్ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమర్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎమ్‌ఈవోలు బాలునాయక్, తరి రాము, ప్రధానోపాధ్యాయులు చంద్రుడునాయక్, ఉపాధ్యాయ నాయకులు మంచికంటి మధు, నెమలి వెంకట్‌రెడ్డి, కట్టా మధు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ప్రసాద్‌నాయక్, నల్లబోతు వెంకటయ్య, ఎన్నమల్ల సత్యం, మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి, సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, చల్లా మట్టారెడ్డి, సైదాచారి, అన్వర్, షకీల్, బుర్రి మొగులయ్య, కాశయ్య, ప్రసాద్, మురళి, జూపల్లి కృష్ణ, భానుప్రకాష్, నగేష్, రాంబాబు, సైదులు, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సహకార కేంద్ర బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి



**నల్గొండ 06 ప్రభాతవార్త :** సహకార కోఆపరేటివ్ బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సహకార ఉద్యోగులను జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, విదేశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు రుణాలు అందిస్తూ అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందని పేర్కొన్నారు. సహకార ఉద్యోగుల హెచ్‌ఆర్ పాలసీ, సింగిల్ విండో డైరెక్టర్ల గౌరవ వేతనం పెంపు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. ఏకరూప మానవ వనరుల పథకం ద్వారా సహకార ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారని తెలిపారు. సహకార బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, కోడి సుష్మ, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగొని రమేష్, డిసిసిబి సిఈవో మదన్మోహన్, కనగల్ ఎంపిపి కరింపాష, కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.